
నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 27, జులై 2024 16 పేజీలు



## కూలీలతో మమేకమై.. దమ్ము చేసి నాట్లు వేసిన ఎమ్మెల్యే




2లో...

మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త: మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామం మాధవరెడ్డి రైతు పొలం పలు గ్రామాల్లో రైతుగా, రైతు కూలీల అవతారం ఎత్తి దమ్ము చేసి మహిళా కూలీలతో కలిసి నాట్లు వేశారు.

# పథకాలకు పెద్దపీట




2 లో..

- ఎత్తిపోతలకు రూ.500 కోట్లు కేటాయింపు,
ఎస్సారెస్పీకి రూ.34కోట్లు ,
మూసి ప్రాజెక్టుకు రూ.64.01 కోట్లు,
డిండి ఎత్తిపోతలకు 300 కోట్లు
- కొత్త గ్రామ పంచాయతీల పక్కా భవనాల నిర్మాణానికి నిధులు
- సంక్షేమ పథకాలకు నిధులు

ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత కల్పించింది. ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. అదేవిధంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు, ఎస్సారెస్పీకి, ఎస్సీ సంక్షేమానికి, రుణమాఫీకి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు పెద్ద ఎత్తున బడ్జెట్‌లో నిధులు కేటాయించి సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత కల్పించింది. సూర్యాపేట జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజి 2 కింద కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆర్అండ్‌బి పనులకు 34 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

## బడ్జెట్‌లో గొల్లకురుమల ఊసేలేదు

- ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం అవుతున్న జీవాల కాపరులు
- నెలలుగా కలెక్టర్ ఖాతాలో మూలుగుతున్న రూ.1.49కోట్ల లబ్ధిదారుల నిధులు

భువనగిరి, ప్రభాతవార్త : ఆర్థికంగా చితికి వెనుకబడిన గొల్ల కురుమలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం గొర్ల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో కొన్ని ఆరోపణలు రావడంతో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కింద అప్పు, సప్పు చేసి వేలాదిరూపాయలను డీడీల రూపకంగా చెల్లించి కలెక్టర్ ఖాతాలోకి జమ చేశారు.

2లో...



## అస్సాంలో ఆర్మీ జవాన్ మృతి

2 లో..



స్వగ్రామం నల్లగొండ జిల్లా అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో, కుటుంబంలో విషాధ ఛాయలు

ప్రత్యేక హెలికాప్టర్‌లో సికింద్రబాద్‌కు మహేష్ మృతదేహం

హాలియా, ప్రభాతవార్త జూలై 26: దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో అర్మీలో చేరి ఓజవాన్ అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన అస్సాం రాష్ట్రంలో చోటు చేసుకుంది. నల్లగొండ జిల్లా అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన ఈరేటి యాదయ్య పార్వతమ్మల సంతానమే ఈరేటి మహేష్(24) ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకంలో భాగంగా 2022లో సూర్యపేటలో జరిగిన సెలక్షన్‌లో మహేష్ ఎంపికయ్యాడు.

# పథకాలకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి...

మూసి ప్రాజెక్టు, అనుబంధ కాలువలు, పనులకు గాను రూ.64.01 కోట్లు ప్రభుత్వము బడ్జెట్‌లో కేటాయించింది. ఎత్తిపోతలు, ఎస్సారెస్పీ కాలువల లైనింగ్ తదితర పనులకు 1200 కోట్లు కేటాయించారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా మొదటి విడతగా సూర్యాపేట జిల్లాలో 14వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. జిల్లాలో అభయ హస్తం పథకం కింద ఇళ్ల నిర్మాణానికి 3,16,885 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వము కేటాయించిన బడ్జెట్ ప్రకారము మొదటి విడతగా జిల్లాలో 14 వవేల మందికి ఇల్లు మంజూరు కానున్నాయి. అదేవిధంగా రుణమాఫీ పథకానికి నిధులు కేటాయించారు. రుణమాఫీతో పాటు రైతు సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లాలో 2.80 లోల మంది రైతులకు ప్రయోజనం కలగనుంది. పెట్టుబడి సాయం రూ.10వేల నుంచి 15 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. సన్న రకం వడ్లు సాగు చచేసే రైతులకు రూ.500 బోనస్ ఇవ్వనున్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీ కూడా ఆగస్టు 15 లోపు పూర్తి చేయనున్నారు. ఆయా పథకాలను భాగంగా అధిక సంఖ్యలో రైతులకు జిల్లాలో ప్రయోజనం కలుగుతుంది. ఎస్సీ సంక్షేమానికి రూ.33,124 కోట్లు కూటాయించారు. ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. దళిత కాలనీలో నివసించే వారికి సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. జిల్లాలో ఎంతోమంది దళితులకు ఎస్సీ సబ్ ప్లాన్‌తో ప్రయోజనం కలగనుంది. నాగార్జునసాగర్ ఎడమకాలపై నిర్మించిన ఎత్తిపోతల పథకాల మరమతుల్లో భాగంగా బడ్జెట్‌లో 500 కోట్లు కేటాయించారు. ఎడమ కాలువ డిస్ట్రిబ్యూటరీ, ఇతర పనులు ఈ నిధులతో చేపట్టనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా ఏళ్ల తరబడి నిర్మాణంలో ఉన్న ఎలిమినేటి మాధవరెడ్డి, శ్రీశైలం ఎడమ గట్టు కాలువలకు మంచి రోజులు వస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన కృషి ఫలించింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ప్రాజెక్టులకు 1200 కోట్లు కేటాయిస్తూ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ప్రకటించారు. డిండి ఎత్తిపోతల పథకానికి 300 కోట్లను కేటాయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టుల నిర్వహనకు కూడా నిధులు కేటాయించారు.



ఇది ఇలా ఉండగా కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు కార్యాలయాల పక్కా భవనాలు లేవు. గత ప్రభుత్వము తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అద్దె భవనాల్లో కార్యాలయ పనులు నిర్వహిస్తున్నారు. కొత్త గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించేందుకుగాను బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి దశలవారీగా ప్రయోజనము కలగనుంది. ఈ మేరకు ప్రభుత్వము నిధులు కేటాయించింది. నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 42 వేల ఇందిర మహిళను నిర్మించనున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేస్తామని ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్నారు. గృహలక్ష్మి పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు సంగతి తెలిసిందే. ఈ పథకాన్ని కూడా సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వము బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లాలో 2,75,272 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,09,919 మంది, నల్లగొండ జిల్లాలో 3,79,602 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరందిరికీ గృహలక్ష్మి పథకం కింద ప్రయోజనం కలగనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి జిల్లాలో వైద్య కళాశాలలు ఉన్నాయి. వైద్య రంగానికి ప్రభుత్వము బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో నలగొండ, యాదాద్రి జిల్లా కేంద్రాల్లో వైద్య కళాశాలలకు పక్కా భవనాల నిర్మాణానికి మోక్షం కలగనుంది. వ్యవసాయ రంగానికి అధిక బడ్జెట్ కేటాయించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ రైతు సంక్షేమ పథకాల కింద పెద్ద ఎత్తున రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఏదిఏమైనాప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఎత్తిపోతల పథకాలకు, పలు ప్రాజెక్టులకు, 6 గ్యారంటీల అమలుకు ఎలాంటి డోకా ఉండదని స్పష్టం అవుతుంది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తూ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన బడ్జెట్ అని పేర్కొంటున్నారు. తెలంగాణలో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనము సాగిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో ప్రభుత్వము పెద్దపీట వేసింది. రైతుల సంక్షేమమే జయంగా ప్రభుత్వము ముందుకు సాగుతుంది.



# బడ్జెట్‌లో గొల్లకురుమల ఊసేలేదు

మొదటి పేజీ తరువాయి...

ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో కొన్ని ఆరోపణలు రావడంతో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కింద అప్పు, సప్పు చేసి వేలాదిరూపాయలను డీడీల రూపకంగా చెల్లించి కలెక్టర్ ఖాతాలోకి జమ చేశారు. యేండ్లు గడిచిపోతున్నా సదరు లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేయకపోవడంతో తమ డీడీల డబ్బులైన తిరిగి ఇవ్వాలంటూ కలెక్టర్ కార్యాలయంలోని ఎదురైన అధికారుల కెల్లా మొర పెట్టుకున్నా గొల్ల కురుమల కోస తీర్చే నాథుడే కరువయ్యాడు. కాగా ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు జీవాల పంపిణీ కార్యక్రమాన్ని యధావిధంగా కొనసాగించడంతో పాటు మరింత ఆర్థిక పరిపుష్టి కల్పించడానికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడమే కాకుండా గురువారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో గొల్ల కురుమల చేయూతపై ఊసే లేకపోవడంతో ఆ కుటుంబాలపై ఆధారపడి జీవనపోరాటం సాగిస్తున్నా గొల్ల కురుమలు ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గతంలో చెల్లించిన డీడీలకే దిక్కుమొక్కు లేకుండా పోవడంతో జీవాల పంపిణీ కార్యక్రమం ఉంటుందా ..? ఊడిపోయిందా ..? అనే సందేహం వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా .. గత యేడేండ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ 18 యేండ్లు నిండిన ప్రతి జీవాల కాపరికి గొర్రెల యూనిట్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో అనేక కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించే వాతావరణం కనిపించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 34,045 మంది లబ్ధిదారులు ఉండగా, అందులో మొదటి విడత 18,655 మందికి జీవాల పంపిణీ చేశారు. రెండవ విడత 15,390 మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేయాల్సి ఉండగా ఇందులో కేవలం 3,132 మంది లబ్ధిదారుల కాంట్రిబ్యూషన్ కింద రూ.43,750 చొప్పున డీడీలు చెల్లించారు. ఇందులో 2,790 మంది లబ్ధిదారులు మాత్రమే జీవాల పంపిణీ చేసి ఆ శాఖ అధికారులు చేతులెత్తేసిన వాతావరణం కనిపిస్తుంది. మిగిలిన 342 మంది లబ్ధిదారులు దొరికిన చోటెల్లా అప్పులు, సప్పులు చేసి 43,750 చొప్పున జిల్లాలో 1,49,62,500లను డీడీల రూపేణ జిల్లా అధికారులకు అందజేశారు. యేండ్లు గడిచిపోతున్నా జీవాల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు కదిపే ప్రయత్నం చేయకపోగా కనీసం డీడీల రూపకంగా చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ జిల్లాలో సుమారుగా 205 మంది లబ్ధిదారులు జిల్లా ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా విన్నవించుకున్నా .. నేటికి ఏ ఒక్క లబ్ధిదారుడికి డీడీలు చెల్లించిన డబ్బులను తిరిగి చెల్లించిన దాఖలాలు లేవు. గత ఏడాది కాలంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. గత ఎన్నికల ముందు గొల్ల కురుమల సామాజిక కుటుంబం నుంచి చట్టసభల్లో అడుగు పెట్టిన ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి ఆర్థికంగా వెనుకబడ్డ జీవాల కాపరులకు మరింత ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం అమలు చేసిన జీవాల పంపిణీ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తూ ఈ కుటుంబాలపై ఆధారపడ్డ కుటుంబాలకు ఆర్థిక చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో ఎలాంటి జాప్యం జరిగిన ప్రత్యేక్ష ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని గొల్ల కురుమల సంఘాల రాష్ట్ర ప్రతినిధులు ఉడతా రవీందర్, మద్దెపురం రాజు, తొట్ల స్వామి హెచ్చరించారు.

## కూలీలతో మమేకమై..దమ్ము చేసి నాట్లు వేసిన ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ అమలుపై రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, రైతు కూలీల సంక్షేమం కొరకు పనిచేస్తుందని, అందులో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేపట్టిందన్నారు. రుణమాఫీ పొందిన రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే





**భువనగిరి ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటు వ్యాధులకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు(ఎం) మండలం కపురాయిపల్లి గ్రామంలో శుక్రవారం సందర్భంగా డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు.గ్రామస్తులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తొట్టెలు, టైర్లు, కొబ్బరి బొండాలు తదితర పాత్రలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని, అంటు వ్యాధులకు దూరంగా ఉండవచ్చుని చెబుతూ డ్రైడే సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల వలన కలిగే లాభాలను వారికి వివరించారు. అనంతరం ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అవుట్ పేషెంట్ వివరాలు పరిశీలించారు. డెలివరీలు బర్త్ ప్లాన్, ఫార్మసీ మందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిరంజన్, ఎంపీవో రమేష్, అధికారులు పాల్గొన్నారు.

## అస్సాంలో అర్మీ జవాన్ మృతి

మొదటి పేజీ తరువాయి...

నల్లగొండ జిల్లా అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన ఈరేటి యాదయ్య పార్వతమ్మల సంతానమే ఈరేటి మహేష్(24) ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకంలో భాగంగా 2022లో సూర్యాపేటలో జరిగిన సెలక్షన్‌లో మహేష్ ఎంపికయ్యాడు. గత రెండేళ్లుగా అస్సాంలోని దటీర్‌ఘాట్ ప్రాంతంలో సైనిక భద్రత దళాల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా ఈనెల 9న మహేష్‌కు తీవ్రమైన జ్వరం , ఛాతిలో నొప్పి వచ్చి అస్వస్థతకు గురయ్యారు. దీంతో అధికారులు స్థానికంగా ఉన్న సైనిక ఆస్పత్రికి తరలించగా అక్కడ వారం రోజుల పాటు చికిత్స అందజేశారు. పరిస్థితి విషమించడంతో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మహేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మహేష్ మృత దేహాన్ని సైనిక లాంఛనాల ప్రకారం ప్రత్యేక హెలికాప్టర్‌లో శుక్రవారం రాత్రి వరకు సికింద్రాబాద్‌కు తీసుకురానున్నారు. కుటుంబంలో ఇద్దరు సైనికులే విధి నిర్వహణలో మృతి చెందిన ఈరేటి మహేష్ తండ్రి యాదయ్యకు ముగ్గురు సంతానం కాగా రెండో కుమారుడు ఈరేటి నరేష్ గత 2019 సంవత్సరంలో మిలటరీలో చేరాడు. నరేష్ జమ్ము కాశ్మీర్‌లోని మహార్‌లో భద్రత దళాల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు. అన్న సైనికుడు కావడంతో తాను కూడా దేశానికి సేవ చేస్తానని మహేష్ 2022 సంవత్సరంలో అగ్నిపథ్ పథకంలో భాగంగా ఉద్యోగం సాధించాడు. మదారిగూడెంలో విషాధ ఛాయలుః గ్రామానికి చెందిన ఈరేటి మహేష్ ఆర్మీలో పని చేస్తూ మృతి చెందడం పట్ల గ్రామంలో ఒక్కసారిగా విషాధ ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద ఎత్తున మహేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహించిన మహేష్ తమ గ్రామానికి ఎంతో గర్వకారణమని గ్రామస్థులు పేర్కొన్నారు. కుమారుడి అకాల మృతితో కుటుంబ సభ్యుల రోధనలు అక్కడున్న చూపరులను కంటతడిపెట్టించాయి.

# బీబీనగర్‌లో పర్యటించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి





*బీబీనగర్, జూలై 26 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిదులు వి.ఆనంద్, ఎం.భారతి, ఆర్.శారద, బి.జ్యోతి తదితరుల ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బీబీనగర్ రెండవ సెంటర్ అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలతో మాట్లాడారు. రోజూ అంగన్‌వాడి కేంద్రంలో భోజనం చేస్తున్నారా లేదా అని అడిగారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పట్ల ఏ విధమైన శ్రద్ధ తీసుకుంటున్నారు అన్న విషయాలను, తల్లులకు ఏ విధమైన సలహాలు ఇస్తున్నారు అన్న విషయాలను ఆరా తీశారు. కేంద్రంలో వంట స్టాక్‌ను ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఓపి వివరాలను తెలుసుకున్నారు. గర్భణీలు, మాతా శిశు ఆరోగ్యం పట్ల అందిస్తున్న సేవలను పరిశీలించారు. అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది సమన్వయంతో గర్భిణీల నమోదు నుంచి డెలివరీ తరువాత ఆరు నెలల వరకు మాతా, శిశు ఆరోగ్యం పట్ల వారి ఇళ్లను సందర్శించి సరైన వైద్య సేవలు అందించాలని, రక్తహీనతను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం పట్ల సలహాలు అందించాలని సూచించారు. అనతంరం రేషన్ షాపును సందర్శించారు. స్టాక్ వివరాల బోర్డు ప్రదర్శించాలని, బియ్యం ఇతర స్టాక్ దెబ్బతినకుండా సరైన విధంగా భద్రపర్చాలని సూచించారు. అనతరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలను సందర్శించారు. కిచెన్, వంట గదులను, డైనింగ్ హాలును పరి శీలించారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థినీలతో మాట్లాడారు. మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా, నాన్వెజ్, గుడ్లు ఎప్పుడెప్పుడు ఇస్తున్నారు అన్న విషయాలను తెలుసుకున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో మెనూ ప్రకారం వంట చేయాలని, విద్యార్థుల పిర్యాదుల రిజిస్ట్రార్ నిర్వహించాలని, ప్రభుత్వం వారికి కల్పించిన అన్ని రకాల వసతులను కల్పించాలని సూచించారు. తదుపరి కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. కిచెన్, మెనూ ప్రకారం భోజనం ఉండా లేదా పరిశీలించారు. పిల్లలకు సరిపడినంత భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, డిసిఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, గురుకుల వసతి గృహాల రీజనల్ కో-ఆర్డినేటర్ రజని, డా॥శిల్పిని, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశభక్తికి ప్రతికలు కార్గిల్ అమర సైనికులు





### గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ రజతోత్సవాలు

### భావోద్వేగానికి గురిచేసిన కెప్టెన్ రాఖీ చౌహాన్ ప్రసంగం

**బీబీనగర్, జూలై 26 ప్రభాతవార్త** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బీబీనగర్ ఆర్మీ శిక్షణ గురుకుల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్గిల్ విజయ్ దివాస్ రజతోత్సవ సభ అందరినీ భావోద్దేగానికి గురి చేసింది. జిల్లా క్షేర ప్రచార అధికారి కోటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్, కెప్టెన్ రాఖీ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల ఒగన్నారు. సైన్యంలో ఆమె అనుభవాలు పంచుకుంటూ కార్గిల్ యుద్ధలో కొన్ని వందల మంది సైనికులు ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారన్నారు. ఆ సైనికుల కుటుంబాలల్లో పిల్లలు, మమిళలు, తల్లిదండ్రులు అంతటి దుఖంలో కూడా దేశభక్తితో వ్యవహారించారని పేర్కొన్నారు. తన సొంత సోదరులు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న విషయాలు ప్రస్తావిస్తూ ఆమె భావోద్వేగానికి గురై కంట తడి పెట్టగా సభలో అందరూ భావోద్వేగం చెందారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సైనికుల అసమాన త్యాగాలతో మనం అంతా ప్రశాంతంగా ఉంటున్నా మన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ రాఖీ చౌహాన్‌తో పాటు హావల్దార్ రవి, రాము, ముస్తఫాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్ పోటీల విజేతలకు బహు మతులు అందజేశారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు, పాటలు దేశభక్తిని చాటుకున్నాయి. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సి పల్, సిబ బ్బంది, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ప్రొగ్రాం పాల్గొన్నారు.

# చిన్నకొండూరులో ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట



*చౌటుప్పల్, జూలై 26 ప్రభాతవార్త*

గ్రామాల్లో నెలకొన్న మౌళిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నకొండూరు గ్రామంలో పల్లె పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రదాన సమస్యలను గుర్తించారు. వాటి పరిష్కరించాలని, వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామంలో పారిశుద్య పనులను మెరుగపర్చాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపధికన చేపట్టాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి పాఠశాల భవనం నిర్మించినా నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదని, వెంటనే ప్రారంభించా లన్నారు. ఎస్సీ కమ్యూనిటి హాల్‌ను వెంటనే పూర్తి చేసి ప్రారంభించా లన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి ఆదిమూలం నందీశ్వర్, డివైఎఫ్ఐ మండల కమిటీ నాయకులు చెరుకు రమేష్‌గౌడ్, ఎలుకరాజు యాదగిరి, ఘర్ష లింగస్వామి, చీమకండ్ల లింగస్వామి, చీమకండ్ల శ్రీరాములు, నరసింహా, తిగుళ్ల రమేష్, గడగొట్టి జంగయ్య, మాంద్ర కోటయ్య, శ్రీకాంత్, బక్క యాదయ్య, ఎస్‌కె.ఇబ్రహీం, రజియా, ఎలుక రాజు బాలక్రిష్ణ, ఆవనగంటి యాదయ్య, నెల్లి సాయిలు, ఎలుకరాజు నర్సింహా, చీమకండ్ల రామచంద్రం, బుచ్చయ్య, కొండ శ్రీశైలం, రెహమాన్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

*చౌటుప్పల్, జూలై 26 ప్రభాతవార్త*



రాష్ట్రంలోని మోడల్ స్కూల్‌లో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉపాధ్యా యులకు వెంటనే బదిలీలు చేపట్టాలని కోరుతూ చౌటుప్పల్‌లోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన తెలిపారు. గత 11 సం.రాలుగా కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వహించడం జరుగుతందని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. 010 పద్దు ద్వారా వేతనాలను ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఖాళీగా ఉన్న పిజిటి, టిజిటి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ దీపా జ్యోషి, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, జూలై 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో లింగారెడ్డిగూడెంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బోదుల వెంకులు ఇటీవల మృతి చెందాడు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.15 వేల నగదును మృతుని భార్య బోదుల రాజమ్మకు శుక్రవారం అందజేశారు. అదే విధంగా కోయ్యలగూడెంకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అల్మాసిపేట గణేష్ కుటుంబానికి సమకూర్చిన రూ.15 వేల నగదును అల్మాసిపేట మాధవికి ట్రస్టు కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం అందజేశారు. ఈ కార ్యక్రమాల్లో కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, ఊదరి యాదయ్య, సుర్కంటి వెంకట్‌రెడ్డి, భగవంతరెడ్డి, ఎర్రగుంట వెంకటేశం, గుర్రం మోహన్‌రెడ్డి, నర్సింహా, అశోక్, సంతోష్‌కుమార్, మురళి, శంకర్, వాసుదేవ్, పురుషోత్తం తదితరులున్నారు.

### బిజెవైఎం ఆద్వర్యంలో విజయ్ దివాస్ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 26 ప్రభాతవార్త*



కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలను నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళావాలలో బిజెవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులైన భారత ఆర్మీ జవాన్‌లకు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు మాట్లాడుతూ భారత జవాన్‌లు దేశానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రంలో బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి శ్రీకాంత్, గుదూరి మంజునాథ్‌రెడ్డి, రాపర్తి నవనీత్, మరసాని సాయి, బద్దం లింగస్వామి, గొల్లూరి యశ్వంత్, మొగుదాల విక్రమ్, బద్దం రాజు, పెద్దగోని నరేష్ తదితరులున్నారు.




# బడ్జెట్ కేటాయింపుల్లో వివక్ష

**కోదాడ (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరిగిందని పలువురు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాంతాలవారీగా వివక్ష జరిగిందని బీజేపీ రాష్ట్రస్థాయి నాయకత్వ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో కోదాడ ప్రాంతానికి పూర్తి అన్యాయం జరిగిందన్నారు. పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి గాని బైపాస్‌లోని కటకమ్మ గూడెం రోడ్డు వద్ద అండర్పాస్ కానీ రామాపురం క్రాస్ రోడ్ వద్ద అండర్ పాస్ నిర్మాణానికి కానీ ఎలాంటి నిధులను కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తాము ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పున పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నూనె సులోచన, కనగాల నారాయణ, ఒర్సు వేలంగి రాజు, వంగవీటి శ్రీనివాసరావు, బొలిశెట్టి కృష్ణయ్య, యాద రమేష్, కృష్ణ ప్రసాద్, లక్ష్మణ్, జనార్ధన్, చిలుకూరు శ్రీనివాస్, మతిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వర్గీకరణ వెంటనే చేపట్టాలి

**నడిగూడెం,జూన్ 26, (ప్రభాతవార్త) :**



ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని ఆగష్టు 9న ఢిల్లీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం కోరారు. శుక్రవారం మండలం లోని శ్రీరంగాపురం గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే చేపట్టాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీజేపీ ఏబీసీడీ వర్గీకరణ 100 రోజుల్లో చేస్తామని చెప్పి 11 సంవత్సరాలు అయినా చేయకపోవడం విడ్డూరమని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును వెంటనే పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గురవయ్య, నాయకులు హుస్సేన్, రాంబాబు, దాసు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కాల పట్టివేత

**కోదాడ (ప్రభాతవార్త):**

తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను ఆంధ్ర ప్రాంతం నుండి కోదాడ పట్టణానికి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం రామాపురం క్రాస్ రోడ్ చెక్పోస్ట్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు జగిని వెంకటేశ్వర్లు నందుల రాజా అనే ఇరువు రెండో ఆటోలలో గుట్కా, అంబర్ ప్యాకెట్లను కోదాడకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు పదివేలు ఉంటుందన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పక్కా భవనాలను నిర్మించాలి

**నడిగూడెం,జూన్ 26, (ప్రభాతవార్త) :**

కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలకు పక్కా భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు కోరుతున్నారు. గత ప్రభుత్వం 2018లో కొత్తగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ఆరేండ్లుగా పక్కా భవనాలు లేకపోవడంతో అద్దె భవనాలలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. నెలవారీగా అద్దెలు, లక్షల రూపాయల్లో చెల్లిస్తున్నారు. దీంతో ప్రభుత్వంపై భారం పడుతుంది. అద్దె భవనాల్లో సరిపడా సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తే పక్కా భవనాలను నిర్మించుకోవచ్చు. ప్రస్తుతం చెల్లిస్తున్నా అద్దె కింద నిధులు మంజూరు చేస్తే పక్కా భవనాలు నిర్మాణాలను జరపవచ్చునని నాయకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు కూడా రెండు, మూడు మాసాల్లో జరిగే అవకాశం ఉన్నందున నిధులు మంజూరు చేసి పక్కా భవనాలను నిర్మించాలని కోరుతున్నారు.

# గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**నడిగూడెం,జూలై26, (ప్రభాతవార్త) :**



మండలంలోని వల్లాపురం గ్రామంలో కిరాణా షాపులో నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్ముతుండగా శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. పట్టుకున్న ప్యాకెట్ల విలువ రూ. 3,350లు ఉంటుందన్నారు. గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కిరాణా షాపు యజమాని ఉపేందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బుంగ మరమ్మత్తులు చేపట్టాలి

**నడిగూడెం,జూన్ 26, (ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువపై రామాపురం వద్ద 120 కిలోమీటర్ పరిధిలో ఏర్పడ్డ బుంగకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు నిలుపుదల చేసినందున వెంటనే మరమ్మత్తుల పనులు ప్రారంభించాలని అన్నారు. ఇప్పటికే వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎడమ కాలువ నీరు నిలుపుదల చేసినందున మరమ్మత్తులు చేయడానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం అధికారులు కాలువకట్టపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపి వేశారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు జరుగుతున్నందున వాహనాలు కాలువ కట్టపై ప్రయాణిస్తాయి. అధికారులు స్పందించి బుంగ మరమ్మత్తులు జరిపించి రాకపోకలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# కార్మికుల వేతనాలు చెల్లించాలి

**నడిగూడెం,జూన్ 26, (ప్రభాతవార్త) :**

గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికుల బకాయిపడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. నెలకు రూ.8,500లు వేతనాలు చెల్లిస్తున్నారని, నెలవారీగా ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమవుతున్న వారికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో నెలవారీగా చెల్లించకపోవడం వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో కార్మికుల పనిభారం అధికమైందని అన్నారు. బకాయిపడ్డ వేతనాలను వెంటనే చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించి సర్వీసును క్రమబద్ధీకరించాలని అన్నారు.

# తిమ్మారెడ్డి గూడెంలో డ్రై డే

**మునగాల (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ.. సీజన్ వ్యాధులను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలోని అపరిశుభ్రత వాతావరణంతో కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. టైర్లలో టెంకాయలలో నీటి నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, హెల్త్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్

# ఆర్టీసీ డిపో మేనేజర్ గా రవీంద్రనాథ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**



హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా రవీంద్ర నాథ్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హుజురాబాద్ ఇంచార్జ్ డిపో మేనేజర్ గా గత కొన్ని నెలలుగా హుస్నాబాద్ డిఎం వెంకటేశ్వర్లు కొనసాగుతుండగా పూర్తిస్థాయి డిపో మేనేజర్ గా మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న రవీంద్రనాథ్ ను హుజురాబాద్ డిపో మేనేజర్ గా బదిలీ చేయగా ఆయన శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ ఆర్టీసీ డిపోను లాభాల బాటలో పయనించేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన ప్రతి చోటికి బస్సును తిప్పేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు సంస్థ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే డిపోను రీజియన్ లోనే కాక రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని డిఎం సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్ ను ఆర్టీసీ ఏడిఎం సత్యనారాయణ, టిఐ 2 ఎల్. సారయ్య, ఉద్యోగులు టిఎస్ సింగ్, రాములు, అశోక్ రెడ్డి, ఉపేందర్, కిషోర్, రవీందర్, తదితర సిబ్బంది ఆయనకు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

# వన మహోత్సవంలో కాలుష్య నివారణ

**కోదాడ, (ప్రభాతవార్త) :**



భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందివాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3,5,6 వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని కమీషనర్ రమాదేవి స్థానిక వార్డు కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, చంద్రశేఖర్‌లతో కలిసి ప్రారంభించి మొక్కలు నాటారు. వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. వార్డుల్లో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులు, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో డీ.రాజ్యలక్ష్మి, ఏ.ఈ.అంజలి, శానిటరి ఇన్స్పెక్టర్, యాదగిరి, భవాని, రవీందర్, నాగరాజు, ఆశావర్కర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిఫండ్ కోసం తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవు

## అదనపు డీసీపి రవి

*వరంగల్ క్రైమ్, జులై 26, ప్రభాతవార్త :*

ఆదాయ పన్ను రిఫండ్ కోసం తప్పుడు వివరాలతో రిటర్న్ సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి తెలిపారు. ఆదాయ పన్ను రిటర్న్లు పై పోలీస్ అధికారులు, సిబ్బందికి జూమ్ మీటింగ్ ద్వారా అవగాహన సమావేశాన్ని శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. వరంగ్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకు హైదరాబాద్ ప్రధాన కమిషనర్ 1 ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ రేంజ్ 3 హైదరాబాద్ పర్యవేక్షణలో వరంగల్ జిల్లా ఆదాయపన్ను అధికారి





మహేందర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సమావేశంలో ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ ఇటీవల కాలం ఆదాయ పన్ను చెల్లింపులు చేస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ వేతన ఉద్యోగులు తమ ఆదాయపన్ను వివరాలను సమర్పించే సమయంలో తప్పుడు మినహాయింపులు, డిడక్షన్లతో ఆన్ లైన్ రిటర్న్ సమర్పించి రావాల్సిన దానికన్నా ఎక్కువ మొత్తంలో రిఫండ్ క్లయిమ్ చేస్తున్నట్లుగా ఆదాయ పన్ను విభాగం నిర్వహించిన దర్యాప్తులో వెలుగు చూడటం జరిగింది. ఇదే రీతిలో తప్పుడు సమాచారంతో ఆదాయపన్ను శాఖలో దరఖాస్తు చేసిన పన్ను చెల్లింపుదారులకు ఆదాయ పన్ను విభాగం తరుపున నోటీసులు జారీ చేయడంతో పన్ను చెల్లింపుదారులు తిరిగి వారు ఐటిఆర్‌యూ ఫారం ద్వారా పన్ను సవరణ చేసి పన్ను చెల్లిస్తున్నారని ఆదాయ పన్ను అధికారి తెలిపారు. పోలీస్ ఉద్యోగులు ఆదాయ పన్ను రిటర్న్లు సమర్పించే సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అందజేయాల్సిన పత్రాలు, ఇలా తప్పుడు వివరాలతో ఆదాయ పన్ను రిటర్న్లు సమర్పిస్తే ఆదాయ పన్ను చట్టం క్రింద ఎలాంటి చర్యలు తీసుకోబడుతాయని అలాగే ఎక్కువ మొత్తంలో రిఫండ్ ఇప్పిస్తామంటూ ముందుకు వచ్చే దళారీలనునమ్మవద్దని అధికారులు పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఎఓ రామకృష్ణ స్వామితో పాటు ఏసీపీలు, ఆర్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌తో రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు

## -మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి

*పరకాల, జులై 27, ప్రభాతవార్త*

అటు జాతీయ బడ్జెట్, ఇటు రాష్ట్ర బడ్జెట్టఓ తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమి లేదని పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రం నుంచి దేశాన్ని పాలిస్తున్న బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎంపిలు, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి ఎనిమిది ఎంపిలు ఉన్నా తెలంగాణకు బడ్జెట్‌లో దక్కించుకున్నది ఏమి లేదని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ఎంపీలు రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అని మండిపడ్డారు. రెండు పార్టీల నాయకులు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్నికలలో గెలవడానికి చెప్పిన గాలి మాటలని, బూటకపు హామీలని తేలిపోయిందన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రబుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశలపై నీల్లు జల్లినట్లు ఉందని దుయ్యబట్టారు. బడ్జెట్‌లో ఒక్క కొత్త సంక్షేమ పథకం కూడా ప్రకటించలేదని, యాదవులు మత్స్యకారులను పట్టించుకున్నపాపాన పోలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలను పెట్టి రైతులను వంచించిదని కాంగ్రెస్ ప్రభుత్వం తన రైతు వ్యతిరేక నైజాన్ని బయటపెట్టిందన్నారు. దళిత బందు పథకం ఊసెత్తలేదన్నారు. దళితులపై వారికి ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని బడ్జెట్ ఒంటిడొల్లా అని పేదల కోసం ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రకటించలేదన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు.



మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి దేశానికే ఆదర్శంగా నిలిపిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ తన హయాంలో అభివృద్ధిలో వెనక్కి నెట్టుతుందన్నారు. ఎన్నికల ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ఎలాంటి కేటాయింపులు జరగలేదని రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ చూస్తే ఊరుకోదని ఈ సందర్భంగా విజయపాల్‌రెడ్డి హెచ్చరించారు.


# కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

## సమర్ధవంతంగా నిర్వహించేందుకు కమిషనర్ సూచనలు

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 26, ప్రభాతవార్త*

బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)ను గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరింత సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్‌కు అధికారులు ఐసిసిసిలో నిర్వహణ కొనసాగుతున్న నేపథ్యంలో నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటును వివరిస్తూ ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా 10 జంక్షన్‌లలో అడాప్టెడ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు జరగాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 జంక్షన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో ఎక్కువ ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల్ని కెమెరాలు గుర్తించి రాడార్ సాంకేతిక ద్వారా గ్రీన్‌లైట్‌ను సూచిస్తాయని ఆయా ప్రాంతాల్లో చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని కమిషనర్‌కు అధికారులు తెలిపారు. ప్రస్తుతం 80 శాతం నిర్వహణ జరుగుతున్నదని, కంపోనెంట్లను అను సంధానం చేస్తూ పూర్తిస్థాయిలో నిర్వహణ జరిగేలా చర్యలు తీసు కోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రధానంగా నగర వ్యాప్తంగా మొత్తం సర్వైలైన్స్‌లో భాగంగా 500 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 200 కెమెరాలు పోలీసు శాఖకు కేటా యించడం జరిగిందని, మితగా 300 కెమెరాలు పౌర సేవల నిమిత్తం (బల్దియాకు సంబంధించి) రాంపూర్ డంపింగ్ యార్డులో ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నీటిసరఫరాకు చెందిన కొన్ని వాల్వ్ వద్ద అక్రమంగా నీరు



వదలకుండా నిఘా నిమిత్తం ఏర్పాటు జరుగుతున్నదని, ఉర్సు గుట్ట, వడ్డెపల్లి చెరువు, భద్రకాళి బండ్, బంధం చెరువు ప్రాంతాల్లో 75 కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వర్షాకాలం నేపథనయంలో లోతట్టు నీటి నిల్వల స్థాయిని తెలుసుకుని ప్రజలను అధికారులు హెచ్చరించడంతో పాటు సిబ్బందిని అప్రమత్తం చేయ డానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్, ఎన్‌ఫోర్సు మెంట్‌లో భాగంగా కెమరాల ఏర్పాటు, సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చిన నేపథ్యంలో రూట్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా వాహనాలు డంపింగ్ యార్డుకు చేరు సమయం ఒకవేళ రూట్ మార్చి వాహనాలు వెళితే గుర్తింపు సులభతరం అవుతుందన్నారు.

ప్రజలకు విపత్తులను గురించి హెచ్చరించడానికి, పన్నుల చెల్లింపులు చేయాలని ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఐటి మేనేజర్ రమేష్, పిఎంసి ఆనంద్, కంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అండన్వాడీ ఆయా మృతి

*చిట్యాల రూరల్, జులై 26, ప్రభాతవార్త:*

తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రం ఆయా మేడి కిష్టమ్మ మృతి చెందింది. కిష్టమ్మకు జ్వరం వచ్చి తీవ్రం కావడంతో కుటుంబీకులు ఆసుపత్రికి తం లిస్తున్నారు. దీంతో లోబిసి కావడం, గుండెపోటు రావడంతో మార్గమధ్యలో మృతి చెందినది.



# గుండెపోటుతో యువకుడు మృతి

*చిట్యాల రూరల్, జులై 26, ప్రభాతవార్త:*



గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన చిట్యాల మండలం లోని వట్టిమర్తి గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వట్టిమర్తి గ్రామానికి చెందిన సిరిపంగి పరమేష్ (35) కిరాణం దుకాణం నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా అంతలోన గుండెపోటు రావడంతో పరమేష్ (35) అక్కడే కుప్పకూలిపోయి మృతి చెందాడు. మృతుడికి తండ్రి, భార్య ఉన్నారు.

# వివాహిత కనిపించడంలేదని ఫిర్యాదు

*చిట్యాల రూరల్, జులై 26, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో దుకాణానికి వెళ్ళిన వివాహిత కనిపించడంలేదని శుక్రవారం ఆ వివాహిత భర్త చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మునుగోడుకు చెందిన దాడి కరుణాకర్‌రెడ్డి ఈనెల 15వ తేదిన తన భార్య జయంతిని వట్టిమర్తి గ్రామంలోని తల్లిగారింట్లో వదిలి వెళ్ళారు. జయంతి ఈనెల 19న స్థానిక కిరాణం దుకాణానికి వెళ్ళేందుకు బయటకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్ళలేదు. బయటకు వెళ్ళిన జయంతి ఎంతకూ రాకపోవడంతో తల్లిదండ్రులు భర్త కరుణాకర్‌రెడ్డికి సమాచారమందించడంతో ఆయన మునుగోడుకు రాలేదని చెప్పాడు వట్టిమర్తికి వచ్చిన కరుణాకర్‌రెడ్డి బంధువులు, స్నేహితుల నివాసంలో వెతకగా ఆచూకీ లభించకపోవడంతో ఆయన తన భార్య కనిపించడంలేదని చిట్యాల ఎస్ఐ-2 లింగయ్యకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తాచాటాలి

*నకిరేకల్, జూలై 26,ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల వెంకటేశ్వర్లు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణంలో ప్రతి కార్యకర్త ఒక్కొక్క సైనికుడై ముందుకు సాగుతూ జరగబోయే గ్రామస్థాయి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో ప్రతి ఒక్కరిని గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రజల సమస్యలపై పనిచేయాలని, అధికార పార్టీ వైఫల్యాలను గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్నగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వనం వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి పందాల సైదులు, ఉపాధ్యక్షులు కాడింగు నాగరాజు, చంద్రగిరి,శీను, యన్నం వెంకటేష, తండు నాగరాజు, కనుకుర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు

**- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అర్హులైన లబ్ధిదారులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో రెండుపడక గదుల ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధ్యక్షతన సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్, జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులతో ఎమ్మెల్యే



కడియం శ్రీహరి సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఐదుమండలాల్లో మంజూరైన 1145 డబుల్ బెడ్‌రూం ఇండ్లలో 615టెండర్ దశలో ఉన్నాయని, పూర్తయిన ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి దామోదర్, టీజీడబ్ల్యు ఐడీసీ ఈఈ నరేందర్‌రెడ్డి, డీఈ కృష్ణకుమార్, ఏఈలు రమేష్, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

## శాఖంబరీ అలంకరణలో శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :




జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర గుడిలో శుక్రవారం శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు శాఖంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం శుక్రవారం పర్వదినం సందర్భంగా శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి వివిధ రకాలైన కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లతో మహిళా భక్తులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి మహాపూర్ణాహుతి చేసి మహా హారతి ఇచ్చారు. శాఖంబరీ అలంకరణలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని నమ్మకం. పూజా కార్యక్రమంలో సౌమ్య, అనురాధ, భారతమ్మ, రాణి, అమృతమ్మ, రేణుక, మాశెట్టి ఉమాప్రకాష్, లత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం

**-బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం**

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను జనగామ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, గత ప్రభుత్వ అనవాయితీతోనే కొనసాగింపుగా సాగిందన్నారు. బడ్జెట్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్స్, మెస్‌చార్జీలపై స్పష్టత కరువైందన్నారు. యూనివర్శిటీలు అభివృద్ధికి నిధులు శూన్యమని, ఇక స్కిల్ యూనివర్శిటీ, ప్రతీ మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఊసేలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలుపాలని ఎస్‌ఎఫ్‌ఐ తరుపున ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత బీఆర్‌ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యూనివర్శిటీల అభివృద్ధికోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. రాష్ట్రంలో ఉన్న పదకొండు యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులు రావని, ఒక్క ఉస్మానియా యూనివర్శిటీకే 350కోట్లుపైగా నిర్వహణకు అవసరం అని, మరి మిగతా యూనివర్శిటీలకు కేటాయింపులు లేవన్నారు. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా పదిహేనుశాతం పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3శాతం నిధులు మాత్రమే కేటాయించారని, విద్యారంగంపై ప్రత్యేక దృష్టిపెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదని, తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు దడిగె సందీప్‌కుమార్, జిల్లా నాయకులు ఆర్య, రాజేష్, రాజు, అరుణ్, శ్రీలత పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 43మంది విద్యార్థుల ఎంపిక

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల ప్రైవేటు ఐటీఐలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్ అండ్ టీ కన్‌స్ట్రక్షన్స్, కైనెస్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారు జాబ్‌మేళా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన జాబ్‌మేళా కార్యక్రమంలో 132మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగా, ఇందులో ఎల్ అండ్ టీ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలో 25మంది విద్యార్థులు ఎంపిక కాగా, కైనెస్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో 18మంది మొత్తం 43మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులకు ఎల్ అండ్ టి తరుపున హెచ్‌ఆర్ కాంతారావు, కైనెస్ మైసూత్ తరుపున హెచ్‌ఆర్ శిరీష వరుణ్, హైందవి, ఏకశిల ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ చింతల రాజు నియామక పత్రాలను అందచేసి అభినందించారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయుటీఎస్ సంఘ లక్ష్యం

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :



ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయు టీఎస్ సంఘ లక్ష్యమని జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. 2024సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమం పీఆర్‌టీయు టీఎస్‌జనగామ మండలశాఖ అధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి నూకల ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాల వలన పెండింగ్‌లో ఉన్న పధోన్నతులను, బదిలీలను రాష్ట్రశాఖ చొరవతీసుకుని ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పించడం జరిగిందని, త్వరలోనే పెండింగ్‌లో ఉన్న డీఎలను విడుదల చేయించడం, అదేవిధంగా హెల్త్‌కార్డులను తెప్పించడం మెరుగైన పీఆర్‌సీని ఇప్పించడం తదితర సమసనయల పరిష్కారం కోసం ముఖ్యమంనరతితో మాట్లాడి త్వరలో వచ్చేటట్టు చూడటం జరుగుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో సానుకూలంగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేసే సంఘం పీఆర్‌టీయు సంఘం అని త్వరలోనే జీవో నంబర్ 11, 12ను సవరణ చేయించి ముఖ్యమంత్రితో మాట్లాడి ఐదువేల ఎస్జీటీ పోస్టులను మంజూరు చేయించి బీఈడీ అర్హత ఉన్నటువంటి ఎస్జీటీలకు కూడా పీఎస్ హెచ్‌ఎంలుగా పధోన్నతి కల్పించే బాధ్యత రాష్ట్ర శాఖ తీసుకుందన్నారు. మోడల్‌స్కూల్ టీచర్స్‌కు 0 10 కింద వేతనాలు అందేవిధంగా కస్తూర్బా పాఠశాలలో పనిచేసే టీచర్స్‌కి, సమాన పనికి సమాన వేతనం త్వరలో అమలు, ఉద్యోగభద్రత కల్పించే విధంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్‌కి పధోన్నతులు కల్పించే విధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఎండి.జలీల్, రాష్ట్ర బాధ్యులు దుర్గాప్రసాద్, పుల్లారెడ్డి, నరేందర్, రమేష్, షఫీ మహ్మద్, జిల్లా బాధ్యులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్‌నాయకులు బచ్చన్నపేట మండలకేంద్రంలో కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మండల నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనే పదాన్ని పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదని, పునర్విభజన చట్టం ప్రస్తావిస్తూ ఆంధ్రకి నిధులు కేటాయించింది కానీ తెలంగాణకు ఏ విషయంలోనూ నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. మోడీ తెలంగాణపై కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ఎండి.యూసుఫ్, మాసపేట రవీందర్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు, నల్లగోని బాలకిషన్, పిన్నింటి నారాయణరెడ్డి, గంగం బుచ్చిరెడ్డి, నల్లనాగుల వెంకటచారి, జంగిటి నరేష్, మాల్యాల అఖిల్, దిడిగె రమేష్, ఎద్దు హరీష్, అల్వాల రమేష్, పిట్టల శ్రీనివాస్, బందారం క్రాంతి, కరుణాకర్, ఎల్లయ్య, నాగరాజు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## మినీ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పాలకుర్తి, జూలై 26 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో రూ.2లక్షల వ్యయంతో నిర్మించిన మినీ వాటర్‌ప్లాంట్‌ను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల ప్రధానకార్యదర్శి బేర్‌భార్గవ్, పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్ కమ్మగాని నాగయ్యగౌడ్, పాఠశాల యాజమాన్యం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**-డీఎం అండ్ హెచ్ హరీష్ జయరాజ్**

రఘునాథపల్లి, జూలై 26 ప్రభాతవార్త :



వర్షాకాలంలో ప్రజలకు సోకే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎం అండ్‌హెచ్ హరీష్‌రాజ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మౌలిక సదుపాయాలు పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. ఆస్పత్రిలో చేపట్టిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు పరీక్షలు నిర్వహించి సరైన మందులు అందించి ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్యసేవలు అందించాలన్నారు. వైద్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాలని విధులపట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి ప్రభాకర్, మండల వైద్యాధికారి కమలాసన్, సూపర్‌వైజర్లు ఝాన్సీరాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, సిబ్బంది పాండారి, వేణుగోపాల్‌రెడ్డి, యాదలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




# తన భూమిని కాపాడాలంటూ వికలాంగుడి నిరసన

**పెట్రోల్ బాటిల్‌తో తహసీల్దారు కార్యాలయం ఎదుట బైఠాయింపు**

**అదికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించిన వైనం**

*రామన్నపేట, జూలై26 (ప్రభాతవార్త)*

కబ్జాకు గురవుతున్న తన వ్యవసాయ భూమిని కాపాడాలని కోరుతూ ఓ వికలాంగుడైన రైతు పెట్రోల్ బాటిల్ వెంట తెచ్చుకుని స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట పెట్రోల్ బాటిల్ వెంట తెచ్చుకుని భైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన వికలాంగుడైన రైతు బోయిని అంజయ్యకు 346 గల సర్వే నెంబరు భూమిలో మూడెకరాల ముప్పై గుంటల వ్యవసాయ భూమి ఉండగా తన భూమి హద్దులకోసం తహసీల్దారు కార్యాలయంలో టి పన్ను చెల్లించి సర్వే చేయించుకున్నారు. అదికారులు నిర్దేశించిన ప్రకారం హద్దులను ఏర్పాటు చేసుకుని కడీలను నాటుతుండగా పక్కన ఉన్న ఆలకుంట్ల రాజు, లింగస్వామి, ఒర్సు రాములు, తిరుమలయ్య వారి కుటుంబసభ్యులు తాము నాటిన కడీలను విరగ్గొట్టి ధౌర్జన్యం చేశారని ఈ విషయంపై స్థానిక ఎస్సై, తహసీల్దారుకు ఫిర్యాదు చేసినా వారు నిర్లక్ష్యం వహించారని తెలిపాడు. తనకు దిక్కులేక విసిగిపోవడంతో కుటుంబంతో సహా ఆత్మహత్యే శరణ్యమని



భావించి పెట్రోల్‌తో తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపినట్లు రైతు అంజయ్య తన గోడును వెళ్ళబోసుకున్నాడు. అనంతరం ఎస్సై, తహసీల్దారులు ఘటనా స్థలానికి చేరుకుని అంజయ్య భూమి విషయానికి సంబంధించిన అంశాన్ని వారం రోజుల్లోగా పరిష్కారం చేస్తామని, దౌర్జన్యంగా కడీలు విరగ్గొట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో ఆ రైతు నిరసనను విరమించుకున్నాడు.

# భూగర్భ జలాల పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం



*నార్కట్‌పల్లి, జూలై 26 (ప్రభాతవార్త)*

భూగర్భ జలాల సుస్థిర యాజమాన్యంలో విద్యార్థుల పాత్ర కీలకం అని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ జి.కృష్ణమూర్తి అన్నారు. మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం జియాలజీ విభాగం మరియు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భూగర్భ జల వనరుల సుస్థిర యాజమాన్యం, నల్లగొండ జిల్లా పరిశీలన అంశంపై జరిగిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాల ముగింపు సమావేశంలో ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సవాళ్ళను అధిగమించేందుకు విలువైన మానవ వనరుల అవసరాన్ని గుర్తించి విశ్వవిద్యాలయం వేదికగా నిష్ణాతులను తయారుచేయడం తమ ప్రధాన ఉద్దేశ్యంగా ఆయన పేర్కొన్నారు. భూగర్భ జల సంరక్షణకు అవసరమైన అన్ని అంశాలపై కూలంకశంగా చర్చించారు. శిక్షకులు తమ జ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు వివరించి విలువైన భూగర్భ జలాల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఓఎస్డీటువిసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ప్రేమ్ సాగర్, జియాలజీ విభాగం అధ్యాపకులు మధుసూధన్ రెడ్డి, అంజనేయులు, మచ్చేందర్, సుధాకర్, వెంకటేష్, శాస్త్రవేత్తలు రాణి, విట్టల, యాదయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా కొరకు దరఖాస్తులు ఆహ్వానం

*కేతేపల్లి, జూలై 26, (ప్రభాతవార్త):*

నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు నాయక్ కేతేపల్లి మండల పర్యటనలో భాగంగా 2024 సంవత్సరానికి సంబంధించి రైతు భీమా కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని కావున 28.06.2024 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి, ఆధార్ కార్డు ప్రకారం 14.08.1965 నుండి 14.08.2006 సంవత్సరాల మధ్య జన్మించి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు అందరూ కూడా కేతేపల్లి, భీమారం, ఇప్పలగూడెం గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో వ్యవసాయం విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్క దరఖాస్తులను స్వయంగా పట్టాదారు (రైతు) వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా రైతు సోదరులకు తెలియజేయటం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏపిజివిబి కేతేపల్లి బ్యాంకు అదికారులతో రుణమాఫీ



గురించి చర్చింటం జరిగిందని ఒక లక్ష రూపాయల లోపు రుణమాఫీ జరిగి అర్హత కలిగి ఉన్న రైతులు అందరికి త్వరితగతిన కొత్త రుణాలు ఇవ్వవలసిందిగా కోరడమైనది. అదేవిధంగా మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువులను తప్పనిసరిగా ఈపోస్ యంత్రం ద్వారానే అమ్మాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో యంఏఓ పురుషోత్తం, ఏఈఓ పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు

*చిట్యాల, జూలై 26, (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దళితులకు సముచిత న్యాయం కల్పించలేదంటూ నిరసిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మని దహనం చేశారు. రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీలకు సముచిత స్థానం ఇవ్వలేదని, గత ప్రభుత్వం కంటే రూ. 3500కోట్లు తక్కువ పెట్టి దళితులని చిన్నచూపు చూస్తుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితులకు పెద్దపీట వేస్తానన్న ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులని విస్మరించడం జరిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జోగు శేఖర్, నకిరేకల్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, చిట్యాల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పాలిమెర నరసింహ, జిట్ట విష్ణు, పాల రవివర్మ, కన్నెబోయిన మహాలింగం, సీనియర్ బిజెపి నాయకులు చికిలమెట్ల అశోక్, గుండాల నరేష్ గౌడ్, జయారపు రామకృష్ణ, భానుక ఉదయ్ సేన, తీగల శివ, మైల నూకేష్, ఉర్సాంతి నాగరాజు, ధర్మారెడ్డి, మంద వంశీ, శివ తదితరులు ఉన్నారు.



## ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా వెంకటేశం

*రామన్నపేట, జూలై26 (ప్రభాతవార్త)*



మండల నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బూరుగు వెంకటేశం, శివరాత్రి రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జె.పి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు భైరబోయిన రమేష్, కణుతాల శేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరుగగా ఉపాధ్యక్షులుగా ఎం.డి గౌస్, కుకుడాల మహేంధర్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.డి తకీయుద్దీన్, సహాయ కార్యదర్శులుగా జినుక శ్రీనివాస్, ముత్యాల రమేష్, కార్యవర్గ సభ్యులుగా మీర్జా అర్షద్‌బేగ్, మద్దెగళ్ళ నర్సింహా, మాండ్ర సత్యనారాయణ, బత్తుల గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ అభివృద్దికి కృషిచేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీని సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ఇబ్రహీం, అప్పం చెన్నకేశ్వర్, ఎటెల్లి శ్రీనివాస్, కొండా మల్లేశం, లవణం చంద్రశేఖర్, లవణం ఉపేందర్, తెల్సూరి మల్లేశం పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న :స్థానిక ఎమ్మెల్యే వీరేశం

*రామన్నపేట, జూలై26 (ప్రభాతవార్త)*



అన్నిదానాల్లో కన్నా రక్తదానం మిన్న అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకుని మండల కేంద్రంలోని రహదారి బంగ్లా ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలను మాని ఆరోగ్యవంతులుగా ఉండి ఆపదలో ఉండే పదిమందికి రక్తం అందించేలా పదిమందికీ ఉపయోగ పడాలన్నారు. యువత కార్గిల్ విజయ దివాస్ స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీ.టీ.సి పున్న లక్ష్మీజగన్‌మోహన్, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, సూపరిండెంట్ వీరన్న, మాజీ వైస్ ఎం.పి.పి ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు.

## జీవనోపాధికి వెళ్ళిన వ్యక్తి మృతి

**నార్కట్‌పల్లి, జూలై 26 ప్రభాతవార్త**



బ్రతుకు తెరువు కోసం ముంబాయి మహానగరానికి వెళ్ళిన మండలం లోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి పర్వతాలు శుక్రవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. పర్వతాలు మరణ వార్త విని గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పర్వతాలుకు ఒక కుమారుడు, నలుగురు కూతుళ్ళు ఉన్నారు. కుటుంబ పోషణకు పొరుగు రాష్ట్రం వెళ్ళి కుటుంబానికే దూరమయ్యాడనివారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

# ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్





**గుండాల ప్రభాతవార్త:**

మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ చేసిన పనులకు సకాలంలో ఎందుకు బిల్లులు చెల్లించడం లేదంటూ జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ ఇంజనీరింగ్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాఠశాల విద్యార్థులకు విద్యాబోధన ఎలా జరుగుతుందని, పాఠశాల ఆవరణలో ఏమేమి సమస్యలు ఉన్నాయో స్వయంగా విద్యార్థుల నుంచి ఆరా తీశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి ఏజెన్సీ నిర్వాహకులకు బిల్లులు సకాలంలో రావడం లేదంటూ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి మీ సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన నిధులతో ఏమేమి అభివృద్ధి పనులు చేపట్టారని, పాఠశాలలు ప్రిన్సిపాల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిధులు విడుదలకాకపోవడంతో కేవలం వచ్చిన 25 శాతం నిధులతోనే కొంతమేర పని చేశామని, చేసిన పనులకు బిల్లులు రావడం లేదంటూ, పనులు చేసిన నిర్వాహకులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా గుండాల మండలంలో 90 శాతం పనులు పూర్తయినట్లు ఇంజనీరింగ్ శాఖ అధికారులు నివేదికలు ఇచ్చారని, వచ్చిన 50 శాతం నిధులు ఎందుకు విడుదల చేయడం లేదంటూ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండాల మండలంలో బిల్లుల విడుదలపై జరుగుతన్న జాప్యంపై పంచాయతీ రాజ్ ఈఈని సెల్ ఫోన్‌లో అడగగా అక్కడ పనిచేసే ఎఈకి అదనంగా మరో రెండు మండలాల్లో విధులు నిర్వహిస్తున్నందు సకాలంలో రికార్డులు చేయలేకపోయారని వివరించే ప్రయత్నం చేయగా అదనపు కలెక్టర్ జోక్యం చేసుకుంటూ పనులు జరగకపోతే 90 శాతం పనులు పూర్తి చేసినట్లు ఎలా నివేదికలు పంపించారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలకు ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి ధనంజయ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్, కస్తూరిబా పాఠశాల ఎస్ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త:**

పిల్లల బంగారు భవిష్యత్ కోసం, ఆరోగ్య తెలంగాణ కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వి.ఆనంద్, ఎం.భారతి, ఆర్.శారద, బి.జ్యోతి నలుగురు సభ్యుల బృందం జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమావేశమై ఆహార భద్రత హక్కు చట్టం ద్వారా అమలు అవుతున్న కార్యక్రమాలను సమీక్షించింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సంక్షేమ కార్యక్రమాల పట్ల జిల్లా యంత్రాంగం మంచి అవగాహనతో ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. రాష్ట్ర ఫుడ్ కమిషన్ మన జిల్లాలో అంగన్వాడీ, పాఠశాలలు, వైద్య కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను, సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఆర్.శారద, వి.ఆనంద్ మాట్లాడుతూ.. 2013లో ఆహార భద్రతా హక్కు చట్టం వచ్చిందని, ఆహార ఉత్పత్తిలో మన తెలంగాణ నెంబర్ వన్‌గాఉందని, అన్నార్తులకు, లబ్ధిదారులకు ఖచ్చితంగా ఆహార భద్రత కల్పించాల్సి ఉందని అన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డిఆర్‌డిఓ సురేశ్, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చెరువు శిఖం భూమిని చూపించాలని కలెక్టర్‌కు వినతి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



అఖిలపక్షం నాయకులు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ కె.జెండగేని కలిసి మోత్కూర్ చెరువు శిఖం సర్వే నెంబర్ 431లో గల 534 గజాల స్థలమును తక్షణమే ఎక్కడ ఉందో చూచించాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తక్షణమే స్పందించి అట్టి స్థలంపై వెంటనే విచారణ చేపడుతానని, అట్టి స్థలం యొక్క పూర్తి ఆధారాలను సేకరిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అఖిలపక్ష నాయకులు ప్రభుత్వ స్థలాలపై చర్యలు తీసుకోవాలని, 431 సర్వే నెంబర్‌లో కబ్జాకు గురైన స్థలాన్ని వెంటనే రికవరీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం నరసింహ, అవిశెట్టి అవిలిమల్లు, గుండగొని రామచంద్రు, బయ్యని రాజు అన్నెపు వెంకట్, మురారీ అంజయ్య, గడ్డం లక్ష్మయ్య, పులకరం మల్లేష్, సజ్జనం మనోహర్, బొల్లు యాదగిరి, బోడ శ్రీను, బండారు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా రోడ్లు

## ప్రమాదకరంగా రహదారులు

## పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,అధికారులు

**చండూరు రూరల్,26జూలై,ప్రభాతవార్త:**


అధికారుల నిర్లక్ష్యం,పాలకుల అలసత్వంతో గ్రామాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. చండూరు మండలంలో వివిద గ్రామాల్లో రహదారులు పూర్తిగా గుంతలమయంగా మారి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులతోపాటు వివిద పనుల నిమిత్తం మండల కేంద్రాలనికి వెళ్లేవారు ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు.వర్షం పడి గుంతల్లో నీరు నిలుస్తుండటంతో గమనించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇలాంటి రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుందని గ్రామస్తులు ఆంధోళ పడుతున్నారు.అధికారులు ,ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.చండూరు మండలంలో నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్ప డిన చొప్పరివారి గూ డెం ,పడవ ఎటితాళ్ల,జోగి గూడె ం,తిమ్మారెడ్డిగూడెం గ్రామపంచాయతీలలో రోడ్లు వర్షం పడిందంటే పట్టపగలే రోడ్డుపై ప్రయాణిస్తున్నవారికి చుక్కలు కనిపిస్తున్నాయని చొప్పరివారిగూడెం ప్రజలు వాపోతున్నారు.బంగారిగడ్డ,దోనిపాముల గ్రామాల్లో ప్రజల పరిస్థితి మరీ ఘోరంగా మారింది.టిప్పర్లవల్ల తారు రోడ్డు పూర్తిగా గుంతలు కావడంతో మట్టిపోశారు.వర్షాలకు రోడ్డు మొత్తం బురదగా మారింది.వర్షం పోయిందంటే దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులకు హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ ఆ పార్టీ ఓటమి పాలు కావడంతో ఆ పనులు శంకుస్థాపనకే పరిమితం అయ్యాయి.ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# దూది వెంకటాపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జడ్పీ సీఈఓ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటట మండలం దూది వెంకటాపురం గ్రామాన్ని జెడ్పీ సీఈఓ శోభారాణి, డిపిఓ సునంద, ఎంపీడీవో నాగవేణిలు సందర్శించారు. త్వరలో కేంద్ర బృందం గ్రామాన్ని సందర్శించ ఉన్నందున గ్రామాన్ని సందర్శించినట్టు అధికారులు చెప్పారు. జిపిలో రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో పరిశుద్ధంపై సూచనలు చేశారు. రోడ్ల పక్కన మొక్కలు నాటారు. రాజాపేట జెడ్పి హై స్కూల్లో వంటగదిని మధ్యాహ్న భోజనం, డ్రై డే గురించి పిల్లలకు తెలిపారు. టెన్త్ విద్యార్థులకు విద్యాబోధన ఇతర వివరాలు అడిగారు. ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, ఎంపీఓ కిషన్, దూది వెంకటాపురం, ప్రధానోపాధ్యాయురాలు సుంచు విజయలక్ష్మి, రాజాపేట బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఇప్ప సంజీవులు పాల్గొన్నారు.



మునుగోడు వార్త

# మోడి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సముచిత స్థానం

### ....బిజెపి చండూరు ఇన్చార్జ్ వేణుకుమార్

**చండూరు,26జూలై,ప్రభాతవార్త:**

మోడి ప్రభుత్వం అన్ని విధాలుగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని భిజెపి చండూరు మండల ఇన్చార్జ్ దర్శన వేణుకుమార్ అన్నారు. శుక్రవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని శిలా అనసూయ గార్డెన్‌లో చండూరు బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుకుమార్ హాజరై మాట్లాడారు.పార్టీకోసం కష్టపడే కార్యకర్తలకు ,నాయకులకు అన్నివిధాల పార్టీ అండగా ఉండి వారిని కౌన్సిలర్‌గా గెలిపించుకుంటామని ,మున్సిపల్ చైర్మన్ బిజెపి కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మోడి ప్రభుత్వం అన్ని విధాలుగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజా సమస్యలు, రోడ్ల సమస్యలపై త్వరలో ఆంధోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ,రాష్ట్ర ఓబిసి మోర్చా




అధికార ప్రతినిధి కోమటి వీరేశం,అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నకేరికంటి లింగస్వామి గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,భూతరాజు శ్రీహరి,సోమ శంకర్,బొబ్బిలి శివ,ఉమ్మడి వెంకటాచారి, తడకమల్ల శ్రీధర్,గండు శ్రీకాంత్,ఇరిగి ఆంజనేయులు,పేర్ల గణేష్, భూతరాజు స్వామి, దోటి శివ,భూతరాజు వేణు,చెరుపల్లి కృష్ణ, గొల్లూరి వెంకన్న, పున్న అరుణోదయ,భూతరాజు రామకృష్ణ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో రోగులపట్ల ఆలసత్వం వహించరాదు

### ...మండల నోడల్ అధికారి జి.సి. మున్నయ్య



**మర్రిగూడ,26జులై,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో రోగులపట్ల అలసత్వం వహించరాదని మర్రిగూడ మండల నోడల్ అధికారి జి.సి. మున్నయ్య అన్నారు.30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్యాధికారులు ,ఆసుపత్రి సిబ్బంది విధుల నిర్వహణపై ఆరా తీశారు. సరైన సమయంలో వైద్యం అందుతుందా లేదా అనే విషయాలను రోగులను ప్రత్యేక అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యాధికారులతో మాట్లాడుతూ విధినిర్వహణలో సమయపాలన పాటించాలని, రోగులపట్ల నిర్లక్ష్యంవహించరాదన్నారు.స్థానికంగా పరీక్షలు నిర్వహించే కేంద్రాలు అందుబాటులో ఉన్నాయా అని వివరాలను తెలుసుకున్నారు.పేషెంట్లు ప్రతి రోజు ఎంతమంది హాజరవుతున్నారని అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా సిబ్బందిగాని, వైద్యులుగాని ప్రతి రోజు గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని సూచించారు.తప్పనిసరి పరిస్థితుల్లో వ్రాతపూర్వకంగా సంబందిత బాధ్యత ఉన్నతాధికారితో అనుమతి పొందాలని తెలిపారు. సీజనల్ అంటువ్యాధులు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో వైద్య శిభిరాలు నిర్వహించి వైద్యపరంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్య క్రమంలో డాక్టర్ అరుణ తారక ,మర్రిగూడ పంచాయతీ కార్యదర్శి యూనఫ్,ఆయా విభాగాల అసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితులకు పది సంవత్సరాల జైలు శిక్ష

### ..ఎస్ఐ యాదయ్య

**చింతపల్లి,26జూలై,ప్రభాతవార్త:**

హత్యాయత్నం కేసులో పది సంవత్సరాల జైలు శిక్షతోపాటు 5వేల రూపాయల జరిమానా విధిస్తూ ఎస్సీ,ఎస్టీ స్పెషల్ సెషన్ జడ్జి ఎన్.రోజా రమణితో శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం తేదీ 23/08/2014 నాడు చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిరిసినగుండ్ల యాదయ్య, సిరిసినగుండలన జగన్,ఎరుకల రమేష్ అనే వ్యక్తులు అదే గ్రామానికి చెందిన కాటేపాక చంద్రయ్య అనే వ్యక్తిపై కర్రలు,రాళ్లతో దాడి చేసి అతనిపై హత్యాయత్నం చేయగా,కాటేపల్లి ఇంద్రకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి చింతపల్లి ఎస్ఐ ధనుంజయ ఎఫ్ఐఆర్ నమోదు



చేయగా, అప్పటి దేవరకొండ డిఎస్పీ మనోహర్,,జి.చంద్రమోహన్ కేసు దర్యాప్తు చేసి సరైన ఆధారాలతో చార్జిషీట్‌ను ఎస్సీ ఎస్టీ నల్లగొండ కోర్టులో దాఖలు చేయగా, సాక్ష్యాధారాలను పరిశీలించి జడ్జి రోజారాణి శిక్ష ఖారురు చేసినట్లు తెలిపారు.ఈ కేసులో పిపి శ్రీవాణి,దామోదరం,స్పెషల్ పిపి ఎస్ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రాసిక్యూషన్ తరుపున వాదించగా, ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టి నిందితులకు శిక్షపడేలా ప్రస్తుత దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, నాంపల్లి సిఐ నవీన్ కుమార్,చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.యాదయ్య,కోడ్లు డ్యూటీ ఆఫీసర్ వెంకట కృష్ణ,హెడ్ కానిస్టేబుల్ ,లైసెన్ ఆఫీసర్లను జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

# రోడ్లపై గమనించి వాహనాలను నడపాలి - శ్రవణ్

### రోడ్డపై మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు



**నార్కట్‌పల్లి, జులై 26 ప్రభాతవార్త**

ఆహారం కోసం రోడ్లపై సంచరించే మూగ జీవాలను గమనిస్తూ వాహనాలను నడిపి వాటి ప్రాణాలను కాపాడాలని మండల యువ నాయకులు నడిංలప్లి శ్రవణ్ కుమార్. శుక్రవారం ఉదయం హైద్రాబాద్ విజయవాడ హైవే పై నార్కట్‌పల్లి బైపాస్ వద్ద ఉన్న హనుమాన్ గుట్ట వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వానరం మృతి చెందిన విషయం ఆ మార్గంలో వెళుతున్న గణేష్ ద్వారా తెలుసుకుని హుటాహుటిన అక్కడికి చేరుకుని గణేష్, చెదురువెల్లి ప్రవీణ్‌లతో కలిసి విగతజీవిగా మారిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు .వీరు ఇప్పటివరకు దాదాపు 36 వానరాలకు అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ హైవైపై ఎన్నో మూగజీవాలు ఆహారం కోసం తిరుగుతూ ఉంటాయి కావున వాహనదారులు కాస్త గమనించి తమ ప్రయాణాన్ని సాగించాలని కోరారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**నార్కట్‌పల్లి, జులై 26 ప్రభాతవార్త**




విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్,మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని మాంద్ర, యల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాల తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఇంపాక్ట్ సభ్యులు కన్నెబోయిన నర్సింహ్మ, పాలకూరి రమేశ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, హిమజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత, తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు

**చండూరు,26జూలై,ప్రభాతవార్త:**



టిఎస్ పిఆర్‌టియు నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఉపాద్యాయ సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మొదటగా శుక్రవారం చండూరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోఉపాద్యా సభ్యత్వ నమోదు ప్రారంభించి సభ్యత్వాల నమోదు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలుముల బాల్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి కొణిదల శంకర్,అసోసియేట్ అధ్యక్షులు ఆదిమల్ల మణిరాజ్,కళింగ చారి,మండలశాఖ అధ్యక్షుడు ధనయ్య,మండల ప్రధాన కార్యదర్శి ఇమామ్,రమేష్,భిక్షపతి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### ..మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీపక్



**మర్రిగూడ,26జులై,ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మర్రిగూడ ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీపక్ సూచించారు.శుక్రవారం మండలంలోని అంతపేట గ్రామంలో వాడవాడలా ఇంటింటా పరిసరాలను ఆయన సర్వే చేసి పరిశీలించారు.నీరు నిల్వ ఉన్న డ్రమ్ములు,నీటి తొట్లు,గుంటలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో డెంగ్యూ సంబందిత దోమలతో వ్యాధులు విస్తరించే అవకాశాలు ఉన్నందున గ్రామాల్లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తవహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఇలాంటి సమస్యలు నెలకొన్నప్పుడు సంబందిత అధికారికి వెంటనే సమాచారం అందించి చర్యలు తీసుకొనేందుకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇంటింటా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎస్‌యుఓ విజయ ప్రసాద్,ఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై వ్యాయామ శాస్త్ర అధ్యాపకుడు

**నార్కట్‌పల్లి, జులై 26 ప్రభాతవార్త**



కౌలాలంపూరు వేదికగా ఈ నెల 27న జరుగు తున్న ఇంటర్నేషనల్ యూత్ కాన్ఫరెన్స్‌కు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ వ్యాయామ శాస్త్ర అధ్యాపకులు డా॥వై.శ్రీనివాస్ రెడ్డి శాంతి, సామరస్యత, సమత్ర మరియు నాణ్యమైన జీవన విధానం కొరకు క్రీడలు అనే అంశంపై ప్రసంగించే అరుదైన అవకాశం లభించినందుకు తోటి అధ్యాపకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం



*మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త*

కాలుష్య నియంత్రణతో అరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రజలందరూ స్వచ్చందంగా పాల్గొని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రైతు పట్టణంగామిర్యాలగూడని తీర్చిదిద్దుదామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. పర్యావరణ పరిరక్షణకు వచ్చే నెల 15 వరకు మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహింతంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన కార్యక్రమంలో ప్రజలందరూ ప్రజా ఉద్యమంగా ముందుకు కదలాలని అందుకు వ్యాపార, వాణిజ్యవేతలు ప్లాస్టిక్ కవర్లను నిషేదంపై వచ్చే నెల ఒకటి నుండి 7వరకు ప్లాస్టిక్ కవర్ల విక్రయం, వినియోగం జరగకుండా చూడాల్సినబాధ్యత చిరు, కూరగాయల వ్యాపారులదేన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యూసుఫ్, 47వ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎంఎ.అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం సరైంది కాదు

## -మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల విభజన హామీలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటి కూడా అమలు చేయడం లేదని, తెలంగాణ రైల్వేకోచ్, బయ్యారం ఫ్యాక్టరీ, యూనివర్సిటీ ఏర్పాటు, మూసీనది ప్రక్షాళన, ఒక ప్రత్యేక ప్యాకేజివంటి హామీలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం సరైది కాదని, మోడీ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొనికేటాయింపులు చేశారని, దేశాభివృద్ధి పట్ల అయనకు చిత్తశుద్ది లేదని విమర్శించారు. సాగర్ కింద ఉన్న లిఫ్టులను ప్రభుత్వం నిర్వహణ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులను, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాండు, ఎండి అంజాద్, రామ్మూర్తి, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు, యేసు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఇంపాక్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ సత్యనారాయణయాదవ్

*మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త*



పర్యావరణహితం కొరకు ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటండి..వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలనిఇంపాక్ట్ ఫౌండేర్ ప్రెసిడెంట్, ప్రముఖ వాస్తు సిద్దాంతి మామిడి సత్యనారాయణయాదవ్ అన్నారు. శుక్రవారం ఇంపాక్ట్‌క్లబ్ ఇంటర్నేషనల్‌ఫౌండర్ గంపా నాగేశ్వర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మొక్కనాటే కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్‌క్లబ్ సభ్యులకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణయాదవ్ మాట్లాడుతూ పట్టణ సమీపంలోని నందిపాడ్ శివారులోని పలు చోట్ల వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికిశ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అగస్టు 1 నుండి 3వ తేది వరకు హైద్రాబాద్ హరిహరకళాభావన్‌లో మెగా ఇంపాక్ట్ వారిచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లగడపాటి సుధాకర్‌రావు, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ మోహన్‌లక్ష్మి, మామిడి రోజాసత్యనారాయణయాదవ్, లక్ష్మిప్రసన్న, కనపర్తి రాంప్రసాద్,నేలకంటి నాగార్జున, నాంపల్లి రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి క్యాంటిన్‌లు ఏర్పాటు చేయాలి

*మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు పొదుపు సంఘాల మహిళలు ముందుకురావాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషర్ఎండి యూసుఫ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణస్థాయి బ్యాంకర్స్ సమావేశంలో మెప్మా అధికారితో కలిసి అయన మాట్లాడుతూ 2024-2025 మెప్మా విభాగానికి సంబంధించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. మహిళా సంఘాల రుణాలు విశ్వకర్మ లోన్ల గ్రౌండింగ్ వీధి వ్యాపారుల లోన్లు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి పి.బక్కయ్య, అర్గనైజర్లు మామిడాల శ్రీనివాసాచారి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల అభ్యున్నతికి కృషి చేస్తా

*మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త*

విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో బిసిల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల అవకాశాలను కల్పించేందుకు అందరి సహకారంతోకృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభసభ్యులు అర్.కృష్ణయ్య అధ్వర్యంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణల సమక్షంలో శుక్రవారంఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం మాట్లాడినపలువురు వక్తలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మోహన్, బిసి సంఘం నాయకులు తదితరులుపాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ బడులు నడిపించాలి

## ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త*



ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత పటిష్టపర్చి కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు నడిపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి విద్యా విధానాన్నిమెరుగు పరిచేందుకు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయల మంజూరు చేసినట్లుపేర్కొన్నారు. అందులో భాగంగా అడపిల్ల చదువు ఇంటికి వెలుగు స్పూర్తితో మిర్యాలగూడ బాలికల ఉన్నత పాఠశాలను ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు క్వింటాళ్ల బియ్యం పట్టివేత

## -మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్

*మిర్యాలగూడ, జూలై 26 ప్రభాతవార్త*




మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం సమీపంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐనరేష్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా అటోలో అక్రమంగా తరలిస్తున్న ఐదు క్వింటాళ్లపిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ బియ్యం దంజ్యాతండాకు చెందిన ధనావత్ నాగు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి భోజన వసతి కల్పించిన పుల్లూరు ఫౌండేషన్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రానికి చెందిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ పుల్లూరు ఉపేందర్ తన తల్లిదండ్రులు అనంతలక్ష్మి, నాగభూషణంల జ్ఞాపకార్థం శుక్రవారం మృతి చెందిన కోయ యాదమ్మ కుటుంబ సభ్యులు బంధువులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలువురు గ్రామస్తులు పుల్లూరు ఉపేందర్ సేవల పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్

ప్రభాతవార్త, సూర్యాపేట:

సూర్యాపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్‌ను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వద్ద కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సూర్యపేటకు చెందిన గోపయ్య చారితో పాటు పలువురు సైనికులకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు చల్ల లక్ష్మయ్య మాట్లాడుతూ.. మనం భారత భూమి గడ్డ మీద స్వేచ్ఛగా నివసిస్తున్నామంటే దేశ సరిహద్దుల్లో సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక మన ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా కార్గిల్ దివస్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, ఆర్‌సీ మీలా



వాసుదేవ్, జెడ్సి బెలిదే శ్రీనివాస్, పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, పబ్బతి ప్రవీణ్ రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, జూకలంటి నాగరాజు పాలవరపు శ్రీశైలం, తోట రమేష్, సోమ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన 7.3శాతం, గత బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన 7.3 శాతం, గత బడ్జెట్‌లో ఇవిద్యారంగానికి రూ.21,389 కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం 21,292 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రభుత్వ విద్యకు ఏ మాత్రం సరిపోదని, తక్షణమే బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు ఈర్ల కార్తీక్, సహాయ కార్యదర్శి



ఎండి.నేహాల్, పట్టణ నాయకులు భవాని శంకర్, సతీష్, మహేష్, గౌతిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కే.అనురాధ కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని వ్యవసాయ శాఖ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు బీమాలో రైతులందరినీ నమోదు చేయాలని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తుల ప్రక్రియయను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం



కార్యాలయం వచ్చిన రైతులతో పంట రుణమాఫీ గురించి చర్చించారు. ఈ ప్రక్రియ మూడు విడుదలగా పూర్తవుతుందని తెలిపారు. పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. గంగోత్రి ఎరువుల తయారీ కంపెనీ యొక్క రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఏవో దుర్గేశ్వరి, ఏఈవోలు పృథ్వి, వీరన్ కుమార్, ఉమారాణి, దివ్య, జెస్సి, తిరుమలరావు, రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, సిలువేరు పెంటయ్య, ఆవుల కలమ్మ, కోట నాగరాజు, లక్ష్మయ్య, స్వామి, కాలనీవాసులు, ఎల్లోజు వెంకటేశం, శ్రీహరి, ఆకుల భాస్కర్, రాజు, కాడయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కురారం రోడ్డు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ప్రమాద భరితంగా గుంతలు ఏర్పడ్డాయి. శుక్రవారం గ్రామస్తులు తమ ఆవేదనను విలేకరులకు తెలియజేశారు. రాజాపేట నుండి కుర్రారంకు వెళ్లే రోడ్డు వెంట రావుల బాలయ్య వ్యవసాయ భాయి వద్ద ప్రమాదాభరితంగా గుంతలు ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని రావి కొండల్ రెడ్డి ఆరోపించారు. ప్రాణాపాయం కలగకముందే అధికారులు స్పందించి రోడ్డుపక్క గుంతలను కూల్చివేయాలని ప్రయాణికులను ప్రజలను రక్షించాలని ఆయన కోరారు. గత ఏడాది కూడా ఇలాంటి గుంతలతో ప్రమాదాలు జరిగినట్లు ఆయన తెలిపారు.

## బీసీలకు నిరాశ మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్

రాజాపేట ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తము బడ్జెట్‌లో బీసీలకు నిరాశనే మిగిలిందని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. శుక్రవారం రాజాపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 55 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 9200 కోట్లు కేటాయించడం బీసీల దురదృష్టకరమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. నేటికీ ఆచరణ పెట్టడం లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రానికి చెందిన కోయ యాదమ్మ మృతిచెందగా చిన్న కూతురు కోయ అలివేల ముందు నడిచి తలకొరివి పెట్టింది. శుక్రవారం ఉదయం కోయ యాదమ్మ మరణించగా తన భర్త యాదగిరి గతంలో మృతి చెందగా ఆరుగురు కుమార్తెలు ఉన్న ఆమెకు ఐదుగురివివాహం చేయగా చినకూతురు అలివేల తలకొరివి పెట్టింది. ఈ సంఘటన చూసిన రనపతి ఒక్కరు చలించి కంటనీరు పెట్టుకున్నారు. పేద కుటుంబానికి చెందిన వారిని ఆదుకోవాలని కుల గ్రామ పెద్దలు కోరారు. అంతిమయాత్రలో బంధువులు, కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 26 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొనితరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపు పెంచాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:

తెలంగాణలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి ఒక ప్రకటనలో తెలియజేశారు. గత అనేక సంవత్సరాలుగా కల్లుగీత కార్మిక సంఘులు, గౌడ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ ప్రభుత్వమైనా కనీసం 500 కోట్లు కేటాయిస్తుందని ఆశతో ఎదురు చూశామని, కానీ నిరాశ మిగిల్చిందని అన్నారు.

## శ్రీ వాసవి దేవాలయంలో శాకంబరి ఉత్సవాలు

ప్రభాతవార్త, సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శుక్రవారం శాకంబరి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతను కూరగాయలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో వేంచేపసి ఉన్న నాగేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించి, శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శించుకొని పూజలు నిర్వహించారు. మహిళలు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్రనామ పారాయణం, వాసవి మాత పారాయణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వయం కృషితో చదువుకొని ముందుకు పోవాలి

**ఆలేరు ప్రభాతవార్త:**
స్వయం కృషితో చదువుకొని విద్యార్థులు ముందుకు సాగాలని, లోక్ అదాలత్ జస్టిస్ కందుల రామ్ నరసయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆలేరు మండల కేంద్రం గొలనుకొండ, మాటూరు గ్రామాలలో భారత రాజ్యాంగం, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, విద్యార్థులకు, యువకులకు అవగాహన యాత్ర కార్యక్రమం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కోఆర్డినేటర్ సత్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి ల్లు, భూమి ఉండాలని లక్ష్యంతో పనిచేస్తున్నానని, మంచి అవగాహనతోనే విద్యను అభ్యసించాలని విద్యార్థులను సూచించారు. అనంతరం స్థానిక ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్ వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాకీ ఆనంద్, మల్లయ్య, సిద్దేశ్వర్, వెంకట రమణ, పవన్ కుమార్, రిట వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

## రైతు బీమా ప్రతి కుటుంబానికి ధీమా

**ఆలేరు ప్రభాతవార్త:**



రైతు బీమా ప్రతి కుటుంబానికి ధీమా అని ఆలేరు మండల వ్యవసాయ అధికారిని దీప్తి అన్నారు. ఆలేరు మండల మందనపల్లి గ్రామంలో రైతులకు రైతు బీమా దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమంలో ఈ సందర్భంగా మాట్లాడారు. ఆలేరు మండల కేంద్రంలో రైతులందరూ ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో ఏఈఓ శాలిని, కడకంచి రాజు, అన్నం సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఉట్కూరి సురేష్, ఐల రాము, బండ శ్రీను తదితరులు పాల్గొన్నారు


## ఢిల్లీలో జరిగే మాదిగల మహా ధర్నాను వియవంతం చేయాలి

**మోటకొండూరు ప్రభాతవార్త:**
ఆగస్టు 9న ఢిల్లీలో జరిగే మాదిగల మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్ బొట్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగలకు పిలుపునిచ్చారు. మోటకొండూరు మండదల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో శుక్రవారం హాలో మాదిగ చెలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయానలి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న పిలుపుమేరకు మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు శ్రీకాంత్, బొట్ట పరమేషన, వంగపల్లి నరసిర్, బొట్ల ఆంజనేయులు, బొట్ల బిక్షపతి, జనగం బాలరాజు, బొట్ల విట్టల్, ఆడపు బిక్షపతి, బొడ్డు నాగులు తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ వివరాలపై బ్యాంకులను సందర్శించిన సుబ్బురి సుజాత

**మోటకొండూరు ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండలంలోని ఏపీజీవీబీ బ్యాంకు, కెనరా బ్యాంక్, చాడా సెంట్రల్ బ్యాంక్లను మండల వ్యవసాయ అధికారి సుబ్బురి సుజాత శుక్రవారం సందర్శించారు. రుణమాఫీ జరుగుతున్న విధానాలపై రైతులతో మాట్లాడారు. లక్ష వరకు రుణమాఫీ జరిగిన రైతులకు వెంటనే రెన్యువల్ చేయాలని బ్యాంక్ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం చాడ క్లస్టర్లోని రైతు బీమా నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఏఈఓలు రమేష్, సంధ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంసుందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
పడమటి శ్యాంసుందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రోటరీ క్లబ్, జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో భిక్షాటన, అనాధలకు, వృద్ధులకు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడమటి పాండు రంగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జననీ ఫౌండేషన్ సభ్యులు మల్యాల వేణు, నందు, భాస్కర్, కార్తీక్, నవీనరెడ్డి, వేణు ముదిరాజ్, అశోక్ రెడ్డి, రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి ఇటుకల దేవేంద్రచారి, సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్, చెన్న లక్ష్మణ్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రిని కలిసిన రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర నాయకులు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ను ఢిల్లీలో శుక్రవారం రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, రాష్ట్ర కోశాధికారి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్, రాష్ట్ర నాయకులు రాజయ్య, జుకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ క్లాసులకు టీవీకి చేయూత

**వలిగొండ ప్రభాతవార్త:**



పట్టణంలో ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి, స్థానికుడు ఆయిటిపాముల రవీంద్ర తను చదువుకున్న పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఆధునిక విజ్ఞానం పొందడానికి డిజటల్ క్లాసుల నిర్వహణకు స్మార్ట్ టివి ఏర్పాటు కోసం శుక్రవారం రూ.20వేలను ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్కు అందించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ.. పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక స్థిరపడి, ఉన్నత పదవుల్లో ఉన్నవారు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గొందమ్మ, ఉపాధ్యాయులు వరమ్మ, విజయ లక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ ఏఎస్పికి ఆహ్వాన పత్రిక అందించిన డాక్టర్ వంగపల్లి

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆగస్టు 9వ తారీఖున జరగబోయే కాచారం కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమంలో శ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా నల్లగొండ అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్ను ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టటిన వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పంజాల వెంకట్ గౌడ్, ప్రముఖ సినీ నిర్మాత సామ శ్రీధర్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర యువజన శాఖ అధ్యక్షుడు శశాంక్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది సంతోష్ కుమార్, ఎస్ఎల్పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, నల్గొండ జిల్లా గౌడ సంఘం అధ్యక్షురాలు భూపతి మాధవి, సూర్యాపేట జిల్లా గౌడ సంఘం అధ్యక్షురాలు నాగమణి, విద్యార్థి సంఘం నాయకుడు సామా నరేష్, రేణుక ఎల్లమ్మ తల్లి భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన నేతలు

**భువనగిరి ప్రభాతవార్త:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీకి వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కె.జెండగేను కలిసి మండల ప్రజలకు ప్రధానంగా ఆరోగ్య సేవలు అందించే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిటి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు.



# సంక్షేమ బడ్జెట్ కాదు సంక్షోభ బడ్జెట్

### - బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రైతు సంక్షేమ బడ్జెట్ కాదు సంక్షోభ బడ్జెట్ అని బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్ అన్నారు. శు క్రవారంరాష్ట్ర బడ్జెట్‌పై నిరసనలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్లు, సహకార సంఘాల ద్వారా వచ్చే నిధులు రూ.70 వేల కోట్లు కాగా ప్రభుత్వం కొత్తగా రూ.71 వేల కోట్లు అప్పుల ద్వారా సమకూర్చుకునే పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రైతులకు ఫసల్ బీమా, రైతు భీమా, వ్యవసాయ సబ్సిడీలు ఇతర రంగాలకు సబ్సిడీల ఊసే లేదని విమర్శించారు. అంకెల గారడి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను, రైతులను మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



బిజెపి నాయకులు బాల వెంకటేశ్వర్లు, గుండెబోయిన వీరబాబు, కుక్కడపు వెంకటేశ్వర్లు, ధేనుమకొండ రామరాజు, శేషగిరిరావు, కుందూరు కోటిరెడ్డి, కీతా శ్రీనివాస్, జనిగల శ్రీనివాస్, గుండా గోపి, కంటు నాగరాజు, కాటెబోయిన లింగరాజు,నర్సింహారెడ్డి, హరీష్, గంగినేని రామకృష్ణ, శివ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### ఎస్ఐ జి.ముత్తయ్య

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 26 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెరల్ ఇనిఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇన్‌వెస్టిట్యూట్ సెర్మని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే అన్ని సబ్జక్టులపై అభిరుచి పెంపకొని మంచి మార్కులు ప్రావీణ్యత సంపాదించాలని అన్నారు. పోటీ పరీక్షల్లో విజేతలుగా మారేలా విద్యాలక్ష్యాలు ఎంచుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాయకత్వం చేసే విద్యార్థులకు బ్యాడ్జిలను



ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్, ప్రిన్సిపల్ మురుగన్, అడ్మినేటి కోటేశ్వరరావు, మౌనిక, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# సాగర్ జలాలతో చెరువులు కుంటలు నింపాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 26 ప్రభాతవార్త

వర్షాలు సమృద్ధిగా కురవక పోవడంతో భూగర్భ జలాలు తగ్గిపోయాయని వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలను నింపాలని సిపిఐ మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు అన్నారు. శు క్రవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో జరిగిన సిపిఐ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో వర్షాలు లేక నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బావుల్లో నీరు ఇంకిపోయాయని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగర్ నీటిని విడుదల చేసి చెరువులు, బావులు నింపాలని కోరారు. ఈనెల 29న హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మండల విస్తృత నిర్మా



ణ కౌన్సిల్ సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పగిడిపాటి సైదిరెడ్డి, గుంజ ఉపేందర్,వెంకన్న, కట్టా రాంరెడ్డి, మద్దుల కృష్ణ, పగిడి సుందరయ్య, వెంకట్ పాల్గొన్నారు.

---

# బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### - బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల జూలై 26 ప్రభాతవార్త

ఈనెల 28న హైద్రాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుంభవన్‌లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్ నందు జరగనున్న బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర స్థాయి విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆయన శుక్రవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ బిసి జనగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం ఏ కులం వారి శాతం ఎంత ఉందో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజకీయ రిజర్వేషన్లు అంతే శాతం ఆయా కులాల వారికి కేటాయించాలన్నారు. ఈనెల 28న సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



సాంబశివరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఇంఛార్జ్ ఎన్.బాల మల్లేష్, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లు పంపిణీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ 3వ ఇన్స్టలేషన్ సెరిమోనీ సందర్భంగా చైర్మన్, న్యూ క్లబ్స్ జోన్-3, అధినేత డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో శుక్రవారం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. టేకుల సుభాష్ రెడ్డి అను నిరుపేద విద్యార్థికి పై చదువుల నిమిత్తం రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా గవర్నర్ రోటరీ తాళ్ళ రాజశేఖర్ రెడ్డి, అధ్యక్షులు మహ్మద్ హనీఫ్ యెమెన్, కార్యదర్శి పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి, కోశాధికారి గుమ్ముల మల్లేశం, అసిస్టెంట్ గవర్నర్ ఏంపల్ల వెంకట్ రెడ్డి, డిప్యూటీ గవర్నర్ సింగసాయిన నరసింహా యాదవ్, చైర్మన్, ఇంటర్ క్లబ్స్ రిలేషన్స్ జోన్-2 గద్దం జ్ఞానప్రకాష్ రెడ్డి, చైర్మన్ పట్నరింగ్ విత్ గవర్నమెంట్ జోన్-3 పక్కిరు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



---

# హుజూర్ నగర్ వార్త

# ఇందిరా మహిళ శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల జూలై 26 ప్రభాతవార్త



మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళ శక్తిని సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి పథకంపై మెప్మా సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ పట్టణంలో పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన ఈ పథకంతో ఉపాధి పొందాలన్నారు. గ్రూపుల నుండి 4 యూనిట్‌లకు గానురూ.60 లక్షలు, వీటిలో ఒక గ్రూప్ మాత్రం ఖచ్చితంగా క్యాటరింగ్ సర్వీస్ ఏర్పాటు చేసుకోవాలి. వ్యక్తిగతంగా 10 యూనిట్‌లకు గాను రూ.81 లక్షలు, అందులో3 యూనిట్లు కూరగాయలు, పండ్లు, 1 యూనిట్ బేకరి, 1 యూనిట్ డైరీ, 1 యూనిట్ మైక్ సెట్, సౌండ్ సెట్స్, 1 యూనిట్ బ్యూటిపార్లర్, 1 యూనిట్ టెంట్ హౌస్, 1 యూనిట్ ఫ్యాన్సీ స్టోర్, 1 యూనిట్ ఫుడ్ ట్రక్‌లు మంజూరైనట్లు యూనిట్లపై మెప్మా సిబ్బంది మహిళల్లో అవగాహన కల్పించి చైతన్యపరచాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, ఇంఛార్జ్ మెప్మా పిడి కాసం రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం



హుజూర్‌నగర్‌రూరల్ జూలై 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఎరగాని గోపాలం, సైదులు, యరగాని గురవయ్య, లక్ష్మి, అనసూయ, సౌజన్య, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు అన్యాయం

## తెలంగాణ చేనేత కార్మిక సంఘం ర్రాష ప్రధాన కార్యదర్శి పాసి కంటి లక్ష్మీ నరసయ్య

మోత్కూర్ ప్రభాతవార్త:

శుక్రవారం పద్మశాలి కాలనీలో పత్రిక విలేకరులతో తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు కలిపి 370 కోట్లు పెట్టడం జరిగిందని, ఇందులో పవర్ లూమ్‌కు 154 కోట్లు పెట్టగా, 187 కోట్లలో మళ్లీ పవర్ కలిపి చేనేతకు కలిపి పెట్టడం జరిగిందని, ఇందులో చేనేతకు ఇంత కేటాయించడం జరిగినది అర్థం కావడం లేదు కానీ భవిష్యత్తులో చేనేత కార్మికులు వారి జీవన పరిస్థిలులు గడవాలంఏట ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదని అన్నారు. బడ్జెట్‌ను సవరించవలసిందిగా,



కనీసం 250 కోట్లు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రాములు, జిల్లా సహాయ కార్యదర్శి పోచం కన్నయ్య, జల్ది రాములు, జిల్లా సహాయ కార్యదర్శి పోచం కన్నయ్య, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగరి రాములు, జెల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

## మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు

తిరుమలగిరి ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు అన్నారు. శుక్రవారం మునిసిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ శాగంగి అనసూయ రాములు పరిశీలించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రత పాటించడం వలన దోమలు పుట్టకుండా ఉంటాయని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి జ్వరం సర్వ నిర్వహిస్తున్నారని, ఎవరికైనా జ్వరం వస్తే వారికి తెలియజేసి ఉచితంగా మందులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



మునిసిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డి, డాక్టర్ మల్లెల వందన, సిహెచ్‌ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, ఆరోగ్య సిబ్బంది, వార్డు ఆఫీసర్లు, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేదిత సార బెల్లం పటిక పట్టివేత

మద్దిరాల, జూలై 26 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చినన ేమిల ఆవాస ప్రాంతానికి చెందిన గుట్టకాడికి తండా గ్రామానికి చెందిన దరావత్ నరేష్ అను వ్యక్తి తన ఇంటి నందు ప్రభుత్వ నిషేద నాటు సారాయి తయ ారు చేయుటకు ఉప యోగించే మూడు బస్తాల 1.50కెజీల బెల్లం, 10కెజీల పటికను అక్రవ ంగా నిలవ చేయడగా సమా చారం మేరకు తుంగతుర్తి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మదునాయుడు తన సిబ్బందితో వెళ్లి అట్టి నిలువ చేసిన నల్లబెల్లం పటికను సీజ్ చేసి అతని మీద సుమోటో కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది మల్లయ్య వెంకటరాములు తదితరులు ఉన్నారు.



# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదల వ్యతిరేక బడ్జెట్

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి

మోత్కూర్ ప్రభాతవార్త:



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా పేదల రైతు వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని విమర్శించారు. మోత్కూర్ పట్టణ కేంద్రంలో వ్యవసాయ కార్మికులతో కలిసి, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ బడ్జెట్‌ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా, అంజమ్మ, గుండు లక్ష్మి, సావేరా, అలవేలు, మమత, సావిత్రి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ లో రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన

శంకరపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని బ్యాంకులు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ లో రైతులకు రుణమాఫీ కాలేదని శుక్రవారం బ్యాంక్ మేనేజర్ ను రైతులు నిలదీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... మండలంలోని వివిధ బ్యాంక్ లలో అర్హులైన రైతుల రుణమాఫీ లిస్టు అందించారు. ఇండియన్ బ్యాంక్ లో మాత్రం మేనేజర్ తప్పిదం వల్లనే రైతులకు రుణమాఫీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**-ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ యునివర్సిటీల అభివృద్ధికి నిధులు శూన్యం**

**- ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల గురించి ఊసే లేదు**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు రామవత్ లక్ష్మణ్‌నాయక్**

కొండమల్లేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ముందు తెలంగాణ రాష్ట్ర 2024-25 వార్షిక బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా పూర్తి స్థాయిలో బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3శాతం ఇది గత ఓటాన్ అకౌంట్‌లో బడ్జెట్‌లో కెటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా గత బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21.389కోట్లు కెటాయించింది. ఇది ప్రస్తుతం రూ.21.2092 కోట్లు కెటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ తమ మెనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలల ఏర్పాటు చేస్తామని చెప్పినది. కాని దానని ఊసు ఈ బడ్జెట్‌లో లేదు. యునవర్సిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉసా ్మనియా, మహిళా యునివర్సిటీ 200 కోట్లు పోను 300కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యునివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యునివర్సిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పాలనలో యునివర్సిటీలు దెబ్బతినాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మెస్, భవనాలు, ఖాళీలు భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్సిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియాకు రూ.1000కోట్లు మహిళ యునివర్సిటీ అభివృద్ధి కోసం రూ.500కోట్లు నిధులు నిర్వహణ బాసర ఐఐటీ అభివృద్ధి అలాగే ఖమ్మ, అదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యునివర్సిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాని యునివర్సిటీలు అభివృద్ధి కోసం రూ.500కోట్లు మాత్రమే కెటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యునివర్సిటీలకు కనీస నిర్వహణకు కూడా నిధులు రావు. ఒక్క ఉస్మానియా యునివరి ్సటీకి కనీసం నిర్వహణకు కూడ నిధులు రావు. ఒక ్క ఉస్మానియ యునివర్సిటీకి 350కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యునివర్సిటీ, ఆగ్రికల్చర్ యున్సివర్సిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కెటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐటీల లాగా మరో రెండు కెటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు. పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌలిక సదుపాయలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ భావిస్తుంది. గురుకులాల నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు. ఇప్పటికే రాష్ట్రంలో 800పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని,ఉన్న గురుకులాలు కూడా సరైన మౌలిక సదుపాయాలు లేవు. ఈ బడ్జెట్‌లో గత ఆరేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్స్ 7వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కెటాయించలేదు. స్కిల్ యునివర్సిటీ ఏర్పాటు చేస్తామబని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15శాతంపైగా నిధులు విద్యారంగానికి కెటాయిస్తామని చెప్పి 7.3శాతం నిధులు మాత్రమే కెటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు జె.చరణ్, ఇద్ది రాములు, రాకేష్, శివయ్య, అరవింద్, మహేష్, మౌనిక స్వాతి, మంజుల చందాన తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం..?

మరిపెడ,జూలై26,(ప్రభాతవార్త)

మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారికి సొంత టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల తిరుగుబాటుతో పదవీగండం ఏర్పడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలిసారి పురపాలక చైర్‌పర్సన్‌గా అరుదైన అవకాశం దక్కించుకున్న సింధూరకుమారికి ఆమె పనితీరులో ప్రజాభిమానం మరగొనకపోవడంతో పాటు వార్డు కౌన్సిలర్లతోను సఖ్యత కనబర్చకపోవడంతో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల ప్రభావంతో సంబంధం లేకుండా సొంతటీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్లు 10మంది ఆమెపై తిరుగుబాటు చేశారు. అప్పటి ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పురపాలకలోను 15వార్డులను టీఆర్ఎస్ పార్టీ గెలిపించుకొని చైర్‌పర్సన్‌గా సింధూరకుమారిని ఎంపిక చేశారు. అవిశ్వాస తీర్మానం కాపిని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పోకు అందజేసినట్లు సమాచారం. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవీకాలం 27జనవరి 2025నాటికి వీరి పదవికాలం ముగియనుంది. కాగా ఆరు నెలల సమయం ముందు సభ్యులు ఈ నిర్ణయం తీసుకోవడంపై సర్వత్ర చర్చనియాంశంగా మారింది. ఇందులో



10మంది మాత్రమే అవిశ్వాస తీర్మాణానికి పూనుకోగా మరికొంతమంది కూడా వారితో జతకట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. టీఆర్ఎస్ పార్టీతో గెలిచిన వీరంతా ఇప్పుడు స్వచ్ఛందంగా అవిశ్వాసానికి ముందుకురావడంపై పార్టీలో చర్చనియాంశంగా మారింది. అయితే అవిశ్వాసానికి కొంత గడువు ఉన్న నేపథ్యంలో కౌన్సిలర్లను టీఆర్ఎస్ నేతలు బుజ్జగిస్తారనే నమ్మకంతో చైర్‌పర్సన్ సింధూరకుమారి ఉన్నట్లు సమాచారం.

# ఏసీబీ దాడులతో అధికారుల్లో కలకలం

పరకాల, జులై 26, (ప్రభాతవార్త)

ఏసీబీ అధికారులు దాడులతో స్థానిక అధికారుల్లో కలకలం మొదలైంది.గురువారం పరకాల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి సబ్ రిజిస్ట్రార్ సునీత, రైటర్ బోట్ల నరేష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించిన నేపథ్యంలో మిగతా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న పలువురు అధికారులకు చెమటలు పడుతున్నాయి. ఏ సమయంలో ఏమి జరుగుతుందోనంటూ అధికారులు భయం గుప్పిట్లో పనులు చేస్తున్నారు. పరకాల రెవెన్యూ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయం నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటాయి. ఈ కార్యాలయాలతో పాటు మిగతా ప్రభుత్వ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. పరకాల పట్టణం రోజు రోజుకు అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుందనే విషయం బహిరంగంగానే వినిపిస్తుంది. ఏ చిన్న పని కావాలన్నా పనిని బట్టి ముడుపులు చెల్లించక తప్పదం లేదనే విమర్శలు ఎక్కువ గానే వినిపిస్తున్నాయి. పలు కార్యాలయాల్లో ఎలాంటి పనులు చేసుకో వాలన్నా ముందుగానే అమ్యామ్యాలు చెల్లించాల్సి వస్తోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. పేద, ధనిక, మధ్యతరగతి ప్రజలు అనే తారతమ్యం లేకుండా ఆయా కార్యాలయాల్లో పనులు కావాలంటే ముడుపులు చెల్లించాల్సిందేనంటున్నారు. అవినీతి అధికారులు లేదంటే తమ పనుల కోసం నెలల తరబడి కార్యాలయ చుట్టు తిరుగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఏ చిన్న పనికోసం వెళ్లినా అధికారులకు డబ్బులు ముట్టజెప్పందే ఫైళ్లను ముందుకు పంపించడం లేదనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సకాలంలో సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికి అధికారులు వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను నిలువుదోపిడికి గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న సిబ్బంది పనికో రేటును నిర్ణయించి తమ వసూళ్ల దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వసూలు చేసిన డబ్బుల్లో పై స్థాయి అధికారులకు వాటా ఇచ్చి తమ పనిని సులువుగా చేసుకుంటున్నారు. కింది స్థాయి అధికారులకు వాటా ఇచ్చి తమ పనిని సులువుగా చేసుకుంటున్నాఉ. కింది స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు ముడుపులు చెల్లించాల్సిందే. అప్పుడే అనుకున్న పనులు సజావుగా జరిగే అవకాశాలు ఏర్పడుతున్నాయని అంటున్నారు. లేదంటే నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఏసీబీ అధికారులు సేకరించినట్లు విశ్వసనీయ సమాచారం. ఏ సమయంలో... ఎప్పుడైనా ఆయా ప్రభుత్వ శాఖ కార్యాలయాపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఏసీబీ అధికారులు తరుచూ తనిఖీలు చేపడితే మరికొంత మంది అవినీతికి పాల్పడుతున్న అధికారులకు భయం ఉండడమే కాకుండా ప్రజలకు న్యాయం చేకూరుతుందని పలువురు భావిస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ఎందుకో... ?

**దోమల నివారణపై పట్టింపులేదా**

**తాడ్వాయి మండలానికి సబ్ యూనిట్ అధికారి ఉన్నట్టా, లేనట్టా ...?**


**గ్రామాలను సందర్శించని మలేరియా టీమ్‌లు**

**దోమల కాటుతో ప్రజలు బెంబేలు**

మేడారం, జూలై 26, (ప్రభాతవార్త):



మారుమూల గ్రామాలలోని నివశిస్తున్న ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ఎందుకని పలు గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. గత వారం రోజులుగా కుండ పోతగా కురుస్తున్న వర్షాలకు రోడ్లకు ఇరు వైపులా వర్షపు నీరు నిల్వ ఉంటుంది. మురుగునీరు పెరగడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఒక వైపు చె త్తా, చెదారం మరో వైపు దోమల బెడద ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దోమలను నివారించడంలో పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఈ సారి మాత్రం మలేరియా అధికారులు ఇప్పటి వరకు గ్రామాలను సందర్శించిన దాఖలాల్లేవు. మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని ఆరోపణలు వస్తున్నాయి. దోమల నివారణకు గాను దోమల మందు పిచికారి చేసేందుకు మండల సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్‌లు దోమల మందు పిచికారి చేసే సిబ్బందిని వెంట తీసుకొని గ్రామాలకు వెళ్లేవారు. వర్షాకాలం ప్రారంభమై 3వ నెల సమీపిస్తుంది. వర్షపు నీరు నీల్వ ఉండి దోమలు బాగా పెరిగాయి. దోమ కాటుతో ప్రజలు





బెంబేలెత్తి పోతున్నారు. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు పోయిందంటే చాలు కాళ్లు, ముఖంపై దోమ కాటుతో దద్దుర్లు వస్తున్నాయి. మలేరియా జ్వరాలు ప్రబలడంతో నానా అవస్థలు పడుతున్నారు. మండలానికి వచ్చినటువంటి మలేరియా సబ్ యూనిట్ అధికారి గ్రామాల్లోకి రాకపోయేసరికి ఉన్నట్టా, లేనట్టా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో మండల సబ్ యూనిట్ అధికారి దోమల నివారణ కోసం గ్రామాల వారిగా సందర్శించి దోమల మందును పిచికారి చేయించే వారు. ఈ విషయాన్ని జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ దృష్టికి తీసుకెళతామని ప్రజలు అంటున్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి రాక పోవడంతో పలు గ్రామాల్లోని హెల్త్ అసిస్టెంట్‌లు కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా డిఎం అండ్ హెచ్ఓ దృష్టి సారించి మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, దోమకాటు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా నివారణ చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులతో నిత్యం మరుగుదొడ్ల క్లీనింగ్

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

బయ్యారం,జూలై26,(ప్రభాతవార్త)



మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమి కొన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని మరుగు దొడ్లును దబ్బ రవి అనే విద్యార్థితో శుభ్రం చేయిస్తుండడం శుక్రవారం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతిరోజు ఒకే విద్యార్థితో ఆ పనులు చేయి స్తుండడం వలన తల్లి దండ్రుల దృష్టికి రావడంతో వారు పాఠశాల ఉపాధ్యా యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు సరైన బోధన చేయకుండా ఒకే పాఠ్యంశాన్ని వారం పది రోజులు బోధించడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠ శాలలో పర్యవేక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మండ లంలో ఎంఈవో పర్యవేక్షణ కొరవడి ఉపాధ్యాయులు విధులను నామ మాత్రంగా కొనసా గిస్తున్నారని పలు ఆరోపణలు సైతం ఉన్నాయి. దీనిపై మండల ఎంఈవో పూల్‌చంద్‌ను వివరణ కోరగా విద్యార్థులతో మరుగుదొడ్డను శుభ్రం చేయిం చడంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు డిఈవో రామారావుకు పిర్యాదు చేస్తామని తెలిపారు.

## నేడు సింగరేణి సీఎండీ పర్యటన

భూపాలపల్లి, జూలై26, (ప్రభాతవార్త)

సింగరేణి సీఎండీ ఎన్ బలరాం భూపాలపల్లి ఏరియాలో శనివారం పర్యటించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో ఉదయం 7 గంటలకు మొక్కలను నాటడం జరుగుతుందని, ఈకార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## మళ్లీ పెరుగుతున్న గోదావరి ...!

వాజేడు, జులై 26, (ప్రభాతవార్త)



గోదావరి మళ్లీ ఉగ్రరూపం దాల్చుతుంది. ఎగువ ప్రాంతాలలో ప్రాజెక్టుల నీరు వదలడంతో శుక్రవారం గోదావరి మళ్లీ పెరుగుతూ పేరూరు వద్ద 51 అడుగులకు చేరుకుంది. మండల వ్యాప్తంగా వాజేడు, గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్యగల కొంగాల కాజ్‌వే పైకి, టేకులగూడెం జాతీయ రహదారిపైకి, పెద్దగొల్లగూడెం, చీకుపల్లి గ్రామాల మధ్యలో జాతీయ రహదారులపైకి వరద నీరు చేరడంతో పలు గ్రామాలకు మరో ఒక సారి రాకపోకలు నిలిచి పోయాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గృహాల వారిని అధికారులు అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలిస్తుండగా మండల కేంద్రంలోని నాగారం వద్ద నాలుగు ఇళ్లు నీటమునిగాయి. వీరిని స్థానిక పున రావాస కేంద్రానికి తరలించారు. పూసూరు వద్ద గోదావరి ఉధృతి తీవ్రంగా పెరుగడం ఇదిలా ఉండగా, ఇంకా పై ప్రాజెక్టుల నుండి నీరు వచ్చే అవకాశం ఉండటంతో ఏటూర్‌నాగారం, వాజేడులలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటి కప్పుడు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## మా వార్డు సమస్యలను పరిష్కరించండి

**-కలెక్టర్‌కు విన్నవించిన కౌన్సిలర్**

పరకాల, జులై 26, (ప్రభాతవార్త)

పరకాల పురపాలక సంఘం 21వ వార్డు అభివృద్ధి,పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు పరకాల పురపాలక సంఘం 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్ వినతి పత్రం అందజేశారు. 21వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం హన్మకొండ లోపాలనాధికారికి వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు.పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.గత కొన్ని సంవత్సరాలుగా వార్డులో సమస్యలు తీష్ట వేసుకొని ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు.వార్డులో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరైన అధికారులు అలసత్వంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడం లేదన్నారు. మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యలను పరిష్కరించి వార్డు అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలిః ఎస్ఎఫ్ఐ

హాలియా, ప్రభాతవార్త జూలై 26ః




విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ అన్నారు. శుక్రవారం హాలియాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు బడ్జెట్ ప్రతులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం, ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువన్నారు. గత బడ్జెట్లో తక్కువన్నారు. గత బడ్జెట్లో విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించిందని, అది ప్రస్తుతం 21,292 కోట్లు కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణమోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని చెప్పి దాని గురించి చర్చే జరపలేదన్నారు. పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు,నూతన భవనాలు లైబ్రరీ, మూత్రశాలలు, మౌలిక సదుపాయాల కోసం ఈనిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ భావిస్తోందన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో జానీ, వరప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్

బీబీనగర్, జూలై 26 ప్రభాతవార్త



బీబీనగర్ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్ఫర్మేషన్, మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ వారి సహకారంతో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విభాగాలు ఘనంగా నిర్వహించాయి. ఇందులో భాగంగా కార్గిల్ అమరవీరులకు ఘన నివాళ్లు అర్పించారు. విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సైన్యములో పనిచేసి, దేశానికి సేవ చేసిన కెప్టెన్ రాఖీ చౌహాన్, సైనికులు రవి, రాము, ముస్తాఫాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్ఫర్మేషన్ నల్లగొండ నుంచి వచ్చిన ఆఫీసర్ కోటేశ్వర్‌రావు, ఆర్మీ విభాగం డైరెక్టర్ కెప్టెన్ రాఖీ చౌహాన్, ప్రిన్సిపల్ డా॥రామక పాండురంగ శర్మలు ప్రసంగించి సైనికుల సహసాలను, సేవలను, దేశభక్తిని, సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డా॥రూప, డా॥స్రవంతి, విజయలక్ష్మీలు కార్యక్రమంలో పాల్గొన్న అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో విజయ్ దివాస్ వేడుకలు

బీబీనగర్, జూలై 26 ప్రభాతవార్త





బీబీనగర్లో బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమంలో అమరులైన జవాన్లకు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, మండల అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందగౌడ్, మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్, పాండురంగం, పంజాల వంశీగౌడ్ తదితరులున్నారు.

## నెమరుగొమ్ములలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫాగింగ్

బీబీనగర్, జూలై 26 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం నెమరుగొమ్ముల గ్రామంలో డెంగ్యూ పాజిటీవ్ కేసు వచ్చిన సందర్భంగా శుక్రవారం కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా॥శ్రావణ్ ఆధ్వర్యంలో ఫాగింగ్, రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ అసిస్టెంట్ మలేరియా అధికారి మధుసూదన్, స్థానిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ఎటువంటి జ్వరం కేసులు నమోదు కాలేదన్నారు. డా॥శ్రావణ్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో దోమల ద్వారా అధికంగా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు పెరగకుండా నిల్వ నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డేగా నిర్వహించుకోవాలని సూచించారు. దోమల తెరలు వాడాలన్నారు.



## చౌటుప్పల్‌లో కొనసాగుతున్న న్యాయవాదుల నిరసనలు

చౌటుప్పల్, జూలై 26 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరింది. సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏర్పాటుకు అడ్డుగా ఉన్న జిఒ నెం. 50ని రద్దు చేయాలని రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినూత్న రీతిలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్డిఓకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాక కార్యదర్శి జిల్లా రమేష్, లైబ్రరీ సెక్రటరీ నర్రి స్వామి, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, వాకిటి నర్సింహారెడ్డి, పాల పరమేష్, తడక మోహన్, భిక్షమయ్య, భిక్షపతి, గంగదేవి రవీందర్, దేశబోయిన శ్రీశైలం, బదుగు శ్రీకాంత్, ఎండి.ఖయ్యూం పాషా, చామట్ల జంగయ్య, అయితవోని శ్రీకాంత్, గర్దాసు రాఘవేందర్, భరత్ తదితరులున్నారు.

## చౌటుప్పల్‌ను విరివిగా మొక్కలు నాటి హరితవనంగా మార్చాలి

**చౌటుప్పల్, జూలై 26 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని విరివిగా మొక్కలను నాటి వీధులన్నింటిని హరితవనంగా మార్చాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి విరివిగా మొక్కలు నాటాలని, కాలనీల్లోని ఖాళీ స్థలాల్లో సైతం మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, డిపో మేనేజర్ శ్రీనాథ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, దండ అరుణ్‌కుమార్, కాంకెట్టి భాస్కర్‌గుప్తా, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఊరుకోం....

**నార్కట్‌పల్లి, జూలై 26 ప్రభాతవార్త** అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల్లో పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ లాంటి వారితో బహిరంగ సభల్లో అధికారం వస్తే అమలు చేస్తామన్న పధకాలను అమలు చేయకపోతే ఊరుకోమని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ అన్నారు. పక్క రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెనువెంటనే పెంచిన పెన్షన్లను ప్రజలకు ఇచ్చి వారికి ఆనందోత్సాహాలను కల్పించిందని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దగ్గరపడుతున్నా నేటికి వారు వాగ్దానం చేసిన ఆసరే , వృద్ధాప్య, వితంతు పెన్షన్లు పెంచి వెంటనే పంపిణీ చేయాలని, వీటికి సంబంధించి బడ్జెట్‌లో కూడా ఎటువంటి నిధులు కేటాయించక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇదే స్థితి కొనసాగితే ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించే రాజకీయ నేపథ్యం తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమవుతుందని ఆయన హెచ్చరించారు.

## వివాహిత కనిపించడంలేదని ఫిర్యాదు

చిట్యాల రూరల్, జూలై 26, ప్రభాతవార్త:





చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో దుకాణానికి వెళ్ళిన వివాహిత కనిపించడంలేదని శుక్రవారం ఆ వివాహిత భర్త చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మునుగోడుకు చెందిన దాడి కరుణాకర్‌రెడ్డి ఈనెల 15వ తేదిన తన భార్య జయంతిని వట్టిమర్తి గ్రామంలోని తల్లిగారింట్లో వదిలి వెళ్ళారు. జయంతి ఈనెల 19న స్థానిక కిరాణం దుకాణానికి వెళ్ళేందుకు బయటకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్ళలేదు. బయటకు వెళ్ళిన జయంతి ఎంతకూ రాకపోవడంతో తల్లిదండ్రులు భర్త కరుణాకర్‌రెడ్డికి సమాచారమందించడంతో ఆయన మునుగోడుకు రాలేదని చెప్పాడు .దీంతో కరుణాకర్‌రెడ్డి బంధువులు, స్నేహితుల నివాసంలో వెతకగా ఆచూకీ లభించకపోవడంతో ఆయన తన భార్య కనిపించడంలేదని చిట్యాల ఎస్ఐ-2 లింగయ్యకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.

ఫోటో రైటప్: చిట్యాల రూరల్ 1,2

## కోతుల దాడిలో వృద్ధుడికి గాయాలు

చిట్యాల రూరల్, జూలై 26, ప్రభాతవార్త:

ఇంటి ఎదుట కూర్చొని ఉన్న ఒ వృద్దుడిపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరచిన ఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెలిమినేడు గ్రామానికి చెందిన కొండాపురం లింగయ్య (75) తన ఇంటి ఎదుట కూర్చొని ఉండగా అకస్మాత్తుగా గుంపులుగా వచ్చిన కోతులు ఒక్కసారిగా మీద పడి దాడి చేశాయి. దీంతో లింగయ్య చేతులకు తీవ్రంగా గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కోతులను చెదరగొట్టడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. గ్రామంలో విచ్చలవిడిగా కోతులు తిరగాడుతున్నాయని వీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కోతుల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు చేసుకోవాలి

**నిడమనూరు, జూలై 26, ప్రభాతవార్తః** పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని మండల పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మంత్రాల సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలంలోని ముప్పారం, ఊట్కూరు, ఎర్రబెల్లి, సోమవారం గూడెం, వెంకటాపురం, మారుపాక, వేంపాడు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో వెంటనే స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి భిక్షంగౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకొండ మాజీ అధ్యక్షులు కిరణ్, ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంలు అమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోటయ్య తదితరులు ఉన్నారు.